తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త







నల్లగొండ | సూర్యాపేట | యాదాద్రి భువనగిరి

శనివారం 6 ఆగస్టు 2022 | 8 పేజీలు


**యాదాద్రిలో ఏపి మంత్రి రోజా పూజలు**



భగవతుందని పూర్వజన్మసుక్రుతం వల్లే, తాను నచ్చిన వ్యక్తితో నచ్చిన పనులు చేయించుకుంటారని కెసిఆర్‌తో యాదాద్రి ఆలయ అధ్భుత నిర్మాణంతో నిరూపణ జరిగిందని ఎంపి మంత్రి రోజా సెల్వమణి తెలిపారు. శుక్రవారం యాదాద్రి శ్రీస్వామి వారి సేవలో విశేష పూజలు, మొక్కులు చెల్లించుకున్నారు.

## కోట్లతో వస్తే ఓట్లతో బుద్ధి చెప్పాలి

- -టిఆర్ఎస్, బిజెపి ఏడు అడుగుల బంధం ఏడేండ్లు నడిచింది
- -సంపాదించడానికి టిఆర్ఎస్, కాపాడడానికి బిజెపి ఉంది
- -పేద ప్రజల కోసం పనిచేసేది కాంగ్రెస్ పార్టీ
- -కాంగ్రెస్ పార్టీ ద్రోహి రాజగోపాల్‌రెడ్డి
- -మునుగోడు గడ్డ కాంగ్రెస్‌కు బలమైన అడ్డా





**నల్లగొండ, ఆగస్టు 5 ప్రభాతవార్త:**

కాంగ్రెస్ పార్టీ గత 66 బడుగు బలహీన వర్గాలకు అండగా ఉందని అలాంటి తల్లిలాంటి కాంగ్రెస్ పార్టీని కాపాడ ఎకుంటావన్నారు. కాంగ్రెస్ పార్టీ మునుగోడు నియోజకవర్గం ముఖ్య కార్యకర్తల సమావేశం చండూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు శంకర్‌నాయక్ అధ్యక్షతన జరిగింది. ఈ సమా వేశానికి ముఖ్యఅతిథిగా పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి హాజరై ప్రసంగించారు. కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డికి కాంగ్రెస్ పార్టీ అధికారం, ఆస్తులు ఇచ్చిందన్నారు. బిజెపి పార్టీకి పావులుగా ఉంటూ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేగా గెలిచి ఈ ప్రాంత ప్రజలను నట్టేట ముంచాడు. మునుగోడులో బొంద పెడతాం. గతం గుర్తుంచుకో కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి 1999 సంవత్సరం తరువాత నీ గత చరిత్ర ఒకసారి గుర్తుచేసుకో ఈ అవకాశం ఇచ్చింది ఎవరో ఏమిటో నీస్థాయి ప్రజలందరూ గుర్తించారు. కాంగ్రెస్ పార్టీ నిన్ను ఎంపీగా, ఎమ్మెల్యేగా, ఎమ్మెల్సీగా అవకాశం ఇచ్చింది. తరువాత నీ భార్యకు ఎమ్మెల్సీగా టిక్కెట్ ఇప్పించుకుని ఓడిపోయావు. ఆర్థిక ప్రయోజనాల కోసం తప్ప అభివృద్ధి కోసం కాదు అని, దేశంలో ఆర్థిక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టింది కాంగ్రెస్ పార్టీ అన్నారు. మునుగోడు ప్రజల నమ్మకాన్ని వమ్ము చేసిన రాజగోపాల్‌రెడ్డికి తగిన బుద్ధి చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారు. కాంగ్రెస్ కంచుకోట ఉమ్మడి నల్లగొండ జిల్లా రాజగోపాల్‌రెడ్డి పార్టీ వీడిన పైతాలు మాత్రమే పోయింది. అసలైన విత్తనం ఎక్కడ పోదు. బిజెపి మతోన్మాద పార్టీ హిందూ, ముస్లీంల మధ్య చిచ్చుపెట్టి రాజకీయాల లబ్ధి పొందాలని చూస్తుంది. ఉప ఎన్నికలు ఎప్పుడు వచ్చిన కాంగ్రెస్ ఘన విజయం సాధిస్తుంది. పూర్వవైభవం వచ్చేలా కలిసికట్టుగా పనిచేయాలన్నారు. రాబోయే ఉప ఎన్నికల్లో టిఆర్ఎస్, బిజెపిలకు తగిన బుద్ధి చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఎల్పినేత భట్టి విక్రమార్క, పిసిసి ఉపాధ్యాక్షుడు మల్లు రవి, వర్కింగ్ ప్రెసిడెంట్ అంజన్‌కుమార్‌యాదవ్, ఏఐసిసి సెక్రటరీ బొసరాజు, నసీం జావీద్, ములుగు ఎమ్మెల్యే సీతక్క, మాజీ పిసిసి, నల్లగొండ ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి, మాజీ మంత్రి జి.చిన్నారెడ్డి, మాజీ సిఎల్పి నేత జానారెడ్డి, అద్దంకి దయాకర్, మాజీ జడ్పీచైర్మన్ బాలునాయక్ పాల్గొన్నారు.

## కాళేశ్వరం నీళ్లు కెసిఆర్ ఫాంహౌజ్‌కేనా

**నిధులిచ్చేది మోడీ పనులు ఆపేది కెసిఆర్**



**భూదాన్‌పోచంపల్లి రూరల్, ఆగస్టు 05 ప్రభాతవార్త :**

రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్‌ను చెట్టుకు కట్టేసి మూసి నీళ్లతో స్నానం చేయించడని బిజెపి రా ష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్‌కుమార్ అన్నారు. ప్రజా సంగ్రామ యాత్రలో భాగంగా శుక్రవారం మండలంలోని పెద్దరావుపల్లి, గౌస్‌కొండ్ గ్రామాల్లో పాదయాత్ర జరిగింది. ఈ పాదయాత్రకు ప్రజలు ఘన స్వాగతం పలికారు. పెద్దరావులపల్లిలో నిర్వహించిన రచ్చబండ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. మూసి నీటితో తినే తిండి పాచిపోతుందని తమ గ్రామాల్లో పెళ్లి చేసుకుందామన్నా పిల్లను కూడా ఇవ్వడంలేదని, ప్రజలు రోగానబారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల కోసం, ఓట్ల కోసం మేము ఇక్కడికి రాలేదని, ప్రజా సమస్యలు తెలుసుకోవడానికి పర్యటిస్తున్నట్లు తెలిపారు. మూసి, గోదావరి, హుస్సేన్ సాగర్‌లు కొబ్బరి నీళ్లలా చేస్తామన్న కేసిఆర్ హామి ఏమైందని ఆయన ప్రశ్నించారు. నీటి ప్రక్షాలణ కోసం 344 కోట్లు కేటాయించారని కేసిఆర్ వచ్చాక మూసి రివర్ ఫర్ కార్పోరేషన్ ఏర్పాటు చేసి 4 వేల కోట్లు కేటాయిస్తామన్నా ఒక్క అడుగు కూడా ముందుకు వేయలేదన్నారు. సబర్మతి నధిని చూసి మూసి సుందరీకరణ చేస్తామని అన్న కేసిఆర్ ఎలాంటి చర్యలు తీసుకోలేదని విమరి ్శంచారు. కేసిఆర్‌కు 300 ఎకరాల ఫాంహౌజ్ ఉందని, తన ఫాంహౌజ్ నీళ్ల కోసం 200 కిలోమీటర్ల దూరంలో ఉన్న కాళేశ్వరం నుండి నీళ్లు తెచ్చుకున్నారు. ఆరోపించారు. వివిద కార్పోరేషన్ ఏర్పాటులో వేల కోట్లు లోన్లు తీసుకుని ఆ నిధులు మింగేస్తున్నారని విమర్శించారు. ప్రతీ ఒక్కరిపై లక్షా 30 వేల అప్పు భారం మోపారని పేదల కోసం తెలంగాణ మోడి 2 లక్షల ఇండ్లను మంజూరు చేసినా వాటిని కట్టించడంలేదని ఆయన మండిపడ్డారు. ఉపాధిహామి పథకం క్రింద రోజుకు రూ.257 ఇసు ్తన్నారని గ్రామాల్లో రూ.100 మాత్రమే కూలీలకు ఇవ్వడం పట్ల ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. మూసి నీటిని బాటిల్‌లో పట్టి ముఖ్యమంత్రి కేసిఆర్‌కు పోస్టులో పంపించానని తెలిపారు. మూసి ప్రక్షాలణ కోసం పివి శ్యాంసుందర్‌రావు 108 కిలో మీటర్ల మూసి నమామి పేరుతో పాదయాత్ర చేశారని ఈ ప్రాంతంలో జిట్టా బాలకృష్ణరెడ్డి మంచి నీటి ఫిల్టర్‌లను ఏర్పాటు చేశారని ఆయన గుర్తు చేశారు. గిరిజన మహిళను దేశ అత్యున్నత పీటంపై కూర్చోబెట్టిన ఘనత ప్రధాని మోడిదేనని ద్రౌపతి ముర్మును రాష్ట్రపతిగా చేయడం గిరిజనులకు ఇచ్చిన గౌవరం అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు పివి శ్యాంసుందర్‌రావు, బిజెపి రాష్ట్ర నాయకులు గొంగిడి మనోహర్‌రెడ్డి, గూడురు నారాయణరెడ్డి, జిట్ట బాలకృష్ణారెడ్డి, కర్ణాటి దనుంజయ, దాసరి మల్లేశం, బూడిద బిక్షమయ్య గౌడ్, బిజెపి మండల అధ్య క్షులు మేకల చొక్కారెడ్డి, నాయకులు గూడూరు నరోత్తంరెడ్డి, చింతల రామకృష్ణ, నోముల గణేష్, ఎన్నం శివకుమార్, రంగారెడ్డి, తిక్క కృష్ణ, కేసారం కృష్ణారెడ్డి, గంజి బస్వలింగం, పల్లెకాడి బస్వయ్య, కొమ్ము బానుచందర్, ముసునూరి యాదగిరి, ఏలె శ్రీను, వినయ్‌చారి, రామకృష్ణ, పార్టీ శ్రేణులు తదితరులు కోట్లతో మీరు వస్తే ఓట్లతో బుద్ధి

## సకాలంలో రుణాలు మంజూరు చేసి ప్రగతికి తోడ్పడాలి

**భువనగిరి, ఆగస్టు 05 ప్రభాతవార్త :**



ఆగస్టు 15 లోపు పిఎంఎస్‌విఏ నిధుల రుణాలను మంజూరు చేసి ప్రగతికి తోడ్పడాలని కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో 2022-23 జూన్ 2022 క్వార్టర్‌కు గాను బ్యాంకుల సమన్వయ సంప్రదింపుల కమిటి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బ్యాంకులు ఇప్పటివరకు సాధించిన లక్ష్యాన్ని అడిగి తెలుసుకున్నారు. అలాగే వ్యవసాయ రంగానికి సంబందిత దీర్ఘకాలిక రుణాలను కూడా బ్యాంకు దృష్టిలో పెట్టాలన్నారు. ఏడాది బ్యాంకులు జూన్ క్వార్టర్‌కుగాను 940.48 కోట్లు సాధించినట్లు ఇది 101 శాతం, జూన్ క్వార్టర్‌కు 27 శాతం నిర్దేశించిన లక్ష్యాన్ని బ్యాంకర్లు సాధించినట్లు తెలిపారు. అడీషనల్ కలెక్టర్ దీపక్‌తివారి మాట్లాడుతూ వీది వ్యాపారులకు బ్యాంకులు, పిఎంఎస్‌విఏ నిధి రుణాలను సకాలంలో మంజూరు చేసి వాళ్ల ఆర్థిక, సమాజిక ప్రగతికి తోడ్పడాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఓ ఎం.ఉపెందర్‌రెడ్డి, ఎల్‌డిఎం రామకృష్ణ, ఈడి ఎస్సి కార్పొరేషన్ మంగ్తా నాయక్, జిల్లా పరిశ్రమల అధికారి శ్రీలక్ష్మి, వ్యవసాయ అధికారిణి అనురాధ, డిఈఓ నారాయణరెడ్డి, తేజ దీప్తి, వినయ్‌కుమార్, బాలసింగ్ నాయక్, కృష్ణ, రఘోత్తంరావు, రవి శేఖర్, బివి రావు వివిద బ్యాంకుల ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



వరలక్ష్మివ్రతం సందర్భంగా శుక్రవారం ఉమ్మడి జిల్లాలోని పలు దేవాలయాల్లో భక్తులు పూజలు, వ్రతాలు నిర్వహించారు.

# వార్షికోత్సవ పుస్తక ఆవిష్కరణ



వార్షికోత్సవ పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే చిరుమర్తి

నార్కట్‌పల్లి, ఆగస్టు 5 ప్రభాతవార్త

పార్టీలకతీతంగా వార్తలకు ప్రాముఖ్యతను ఇచ్చి ప్రజా సేవ చేసే నాయకులకు ఎల్లవేళలా అండదండగా ఉండే వార్త దినపత్రిక కు వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపారు నకిరేకల్ నియోజకవర్గ శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య.శుక్రవారం నార్కట్‌పల్లి మండల కేంద్రంలో 26 వార్షికోత్సవ పుస్తకాన్ని ఆయన ఆవిష్కరించి మాట్లాడారు.వార్తా దినపత్రిక గత 26 సంవత్సరాలుగా అంకిత భావంతో ధీటైన సేవలందించడంతోపాటు అక్షరమే ఆయుధంగా మలచి నిజాలను నిర్భయంగా వెలికితీస్తూ, ప్రజాసమస్యలపై సమరం చేస్తూ, పత్రికా రంగంలో ప్రభంజనాన్ని సృష్టిస్తూ, అందరి ఆదరాభిమానాలను, ప్రశంసలను అందుకుంటున్న వార్తా జాతీయ దినపత్రికకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలకోసం పాటుపడే నాయకులకు అండగా , సమాజంతో పాటు సమాజ శ్రేయస్సుకు పాటుపడే తమ వంటి నాయకుల ఎదుగుదలలో కూడా పత్రిక కృషి ఉందని అటువంటి సంస్థ మరింత అభివృద్ధి పథంలో సాగాలని కోరుకుంటున్నామన్నారు.కార్యక్రమంలో నకిరేకల్ నియోజకవర్గ వార్తా దినపత్రిక విలేఖరులు, స్థానిక నాయకులు దోసపాటి విష్ణుమూర్తి,దాచెపల్లి రవీందర్, దోసపాటి రఘు, అమరవాది రాములు, బండారు శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# చెర్వుగట్టులో అమ్మవారిరి సన్నిధిలో సామూహిక వరలక్ష్మీ వ్రతం

వైభవంగా వరలక్ష్మీవ్రతములు



నార్కట్‌పల్లి, ఆగస్టు 5 ప్రభాతవార్త

శ్రావణ మాసం పౌర్ణమికి ముందు వచ్చే శుక్రవారం రోజును అనాదిగా వరలక్ష్మీ వ్రతములు ఆచరించి అమ్మవరాని వివిధ విధములుగా పూజించి అష్ట ఐశ్వర్యములు, సుఖశాంతులను పొందడానికి ఆచరిస్తున్నాము.అదే విధంగా శుక్రవారం మండలంలోని అన్ని గ్రామాలలో కూడా భక్తులు అత్యంత భక్తి శ్రద్ధలతో వరలక్ష్మీ వ్రతాలను ఆచరించి మొక్కులు తీర్చుకున్నారు.వసతి ఉన్న వారు ఇండ్ల వద్దనే పూజలాచరించుకోగా అన్ని దేవాలయాలలో సామూహిక వరలక్ష్మీ వ్రతములను అర్చకుల ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా నిర్వహించారు.మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని కొలుచుకుని వాయినాలు ఇచ్చుకున్నారు.మండలంలోని ప్రసిద్ధ శైవ క్షేత్రం చెర్వుగట్టు శ్రీశ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి దేవాలయంలో అర్చకులు పోతులపాటి రామలింగేశ్వర శర్మ అమ్మవారి కథను వినిపిస్తూ మహిళలచే వ్రతం ఆచరింపజేశారు.నార్కట్‌పల్లి మండల కేంద్రంలోని శ్రీశ్రీ వారిజాల వేణుగోపాలస్వామి దేవాలయంలో అర్చకులు కారంపూడి సంపత్ కుమారాచారి, ఆలయ చైర్మన్ బండారు శ్రీనివాసులు గీతల ఆధ్వర్యంలో , చెర్వుగట్టు ఎల్లారెడ్డిగూడెం గ్రామాలలో ఉన్న వాసవీ నిత్యాన్నదాన సత్రాలలో వైభవంగా వరలక్ష్మీ పూజలను ఆచరించారు.కార్యక్రమాలలో ఆయా గ్రామాల ప్రజలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# బీఎస్‌పీ నియోజకవర్గ సమీక్ష సమావేశం

హాలియా, ప్రభాతవార్త. అగస్టు 5ః

హాలియా మున్సిపాలిటీలోని అర్అండ్‌బి అతిధి గృహంలో బీఎస్‌పీ పార్టీ నియోజకవర్గ సమీక్ష సమావేశాన్ని నియోజకవర్గ అధ్యక్షుడు తక్కెళ్లపల్లి శ్రీను అధ్యక్షతన శుక్రవారం నిర్వహించారు. ఈసందర్భంగా నియోజకవర్గ అధ్యక్షుడు అదిమళ్ల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పార్టీ భవిష్యత్ కార్యాచరణ, సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ జయంతి, అర్ఎస్‌పీ జాయినింగ్ ఉత్సవాల గురించి చర్చించారు. అదే విధంగా అగస్టు 15న బహుజన రాజ్యాధికార యాత్రకు సంఘీభావంగా త్రిపురారం మండలం నుంచి సైకిల్‌యాత్ర ప్రారంభం గురించి తీర్మాణం చేశారు. కార్యక్రమంలో బత్తుల ప్రసాద్, నవీన్, బైరాగి విజయ, జిల్లా మధు, చర్క శివకుమార్‌గౌడ్, కుక్కమూడి ముత్యాలు, కొమ్మ రమేష్, సత్యం, ముత్యాలు, లత, రేపాక నర్సింహా, శేఖర్, ప్రభాకర్, విజయ తదితరులు పాల్గొన్నారు.

# మండల సర్వసభ్య సమావేశం

నార్కట్‌పల్లి, ఆగస్టు 5 ప్రభాతవార్త

నార్కట్‌పల్లి మండల సర్వసభ్యసమావేశాన్ని ఈ రోజు మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించనున్నందున అందరు ప్రజా ప్రతినిధులు, అధికారులు తప్పకుండా హాజరుకావాలని ఎంపిడిఓ యాదగిరి ఒక ప్రకటనలో తెలిపారు.

## వంటావార్పు కార్యక్రమంలో మండల సాధన సమితి సభ్యులు

మండల సాధన పోరాటంలో 13వ రోజు



నార్కట్‌పల్లి, ఆగస్టు 5 ప్రభాతవార్త

అమ్మనబోలు గ్రామాన్ని పరిసర గ్రామ పంచాయితీలతో కలిపి మండలంగా ఏర్పాటు చేయానల ఇడిమాండ్ చేస్తూ పోరటం చేస్తున్న సంగతి తెలిసిందే.మండల సాధన పోరాటంలో భాగంగా చేస్తున్న నిరసన కార్యక్రమాలు 13 రోజులనుండి చేస్తున్నారు.కార్యక్రమాలలో భాగంగా గ్రామంలో వంటావార్పు నిర్వహించారు.ప్రజాప్రతినిధులు స్పందించి అమ్మనబోలు గ్రామాన్ని మండల కేంద్రంగా ప్రకటించే వరకు మా నిరసనలు కొనసాగుతాయని మండల సాధన సమితి సభులు పేర్కొన్నారు.కార్యక్రమాలలో అమ్మనబోలు సహా 14 గ్రామ పంచాయితీల ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# క్రీడా ప్రాంగణ పనులను పరిశీలిస్తున్న ఎంపిపి

ప్రాంగణాలను త్వరగా తీర్చిదిద్దాలి



నార్కట్‌పల్లి, ఆగస్టు 5 ప్రభాతవార్త

తెలంగాణ గ్రామీణ క్రీడా ప్రావగణాలను అతి త్వరగా పూర్తి చేయాలని నార్కట్‌పల్లి మండల ప్రజా పరిషత్ అధ్యక్షుడు సూదిరెడ్డి నరేందర్ రెడ్డి ఆదేశించారు.శుక్రవారం ఆయన మండలంలోని ఎనుగులదోరి మరియు చౌడంపల్లి గ్రామాలలో జరుగుతున్న క్రీడా ప్రాంగణాల ఏర్పాటు పనులను పరిశీలించి తగు సూచనలను అందజేశారు.అనంతరం ఎనుగులదోరి గ్రామంలో హరితహారంలో భాగంగా స్థానిక సర్పంచ్‌తో కలిసి మొక్కలను నాటారు.వారి వెంట సర్పంచ్‌లు సతీష్, మధు, ఎంపిడిఓ యాదగిరి గౌడ్, ఏపిఓ యాదయ్య, ఈసీ రాంబాబు, టెక్నికల్ అసిస్టెంట్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్దలతో వరలక్ష్మి వ్రత పూజలు



వెంకటేశ్వరస్వామి అలయంలో పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

హాలియా, ప్రభాతవార్త. అగస్టు 5ః

అనుముల మండలంలో శ్రాణమాస రెండవ శుక్రవారం సామూహిక వరలక్ష్మి వ్రతాలను భక్తిశ్రద్దలతో ఘనంగా జరుపుకున్నారు. మహిళలు తమ ఇళ్లలో అమ్మవారి రూపంలో కళశస్థాపన చేసుకొని కుంకుమ పూజలు నిర్వహించారు. అదే విధంగా హాలియా మున్సిపాలిటీలోని స్వయంభూవెంకటేశ్వరస్వామి, సాయిమందిరం, రామాలయాల్లో నిర్వహించిన వరలక్ష్మి వ్రత పూజలలో అధిక సంఖ్యలో మహిళా భక్తులు పాల్గొని పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో అర్చకులు, అలయ కమిటీ సభ్యులు, మహిళా భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఆధ్వర్యంలో ధరలు తగ్గించాలని ధర్నా



ఆర్డీఓ కార్యాలయంలో వినతిపత్రాన్ని అందజేస్తున్న బిఎల్అర్, వేణుగోపాల్‌రెడ్డి. నాయకులు

మిర్యాలగూడ క్రైం, ఆగస్టు 5 ప్రభాతవార్త

ప్రజా సంక్షేమం కొరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెంచిన ధరలు తగ్గించాలని మిర్యాలగూడ మున్సిపల్‌ఫ్లోర్ లీడర్ బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్అర్), పట్టణ అధ్యక్షులు నూకల వేణుగోపాల్‌రెడ్డిలు డిమాండ్ చేశారు. ఎఐసిసి అదేశానుసారం పిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి పిలుపు మేరకు పెట్రోల్, డిజిల్ ధరలతో పాటు జీఎస్‌టి భారం తగ్గించాలని కోరుతూ శుక్రవారం అర్డీఓ కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ పెరిగిన నిత్యావసర ధరలతో సామాన్య మధ్య తరగతి ప్రజల జీవనం అత్యంత దయనీయంగా మారిందన్నారు. అస్తవ్యస్త విధా నాల వల్ల అర్థిక మాధ్యం ఏర్పడి ప్రజలు ఇబ్బంలు పడుతుంటే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పన్నులు పెంచి వాటాలు పంచుకుంటున్నాయని ఎద్దేవా చేశారు. వరదలతో దెబ్బతిన్న పంట పొలాలు నివాస గృహాలకు నష్టపరిహారాన్ని చెల్లించని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మొండి వైఖరిని కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తు ఒదన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్‌సెల్ అధ్యక్షుడు ముదిరెడ్డి నర్సిరెడ్డి, జిల్లా మహిళా అధ్యక్షురాలు మాధవి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తమ్మడబోయిన అర్జున్, జిల్లా ప్రధానకార్యదర్శి చిలుకూరి బాలు, కౌన్సిలర్లు దేశిడి శేఖర్‌రెడ్డి, గంధం రామ కృష్ణ, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు అజారుద్దీన్, నాయకులు చల్లా వెంకన్నయాదవ్, మైబెలి, మోయిజ్, ఇమ్రాన్, బంటు శ్రీనివాస్, సికిందర్, ఇంద్ర చారి, వెంకటేష్, మస్తాన్ పాల్గొన్నారు.

# ఛలో ఢిల్లీకి బయలుదేరిన బిసిసంఘం నాయకులు



ఛలో ఢిల్లీకి వెళ్తున్న బిసి సంఘం నాయకులు

మిర్యాలగూడ రూరల్, ఆగస్టు 7 ప్రభాతవార్త

హలో బిసి ఛలో ఢిల్లీ పిలుపు మేరకు శుక్రవారం బిసి సంఘం నాయకులు రైలులో ఢిల్లీ బయలుదేరారు. ఈ సందర్భంగా బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ మాట్లాడుతూ బిసిల హక్కుల కోసం ఈనెల 7న ఢిల్లీ తలకటోరా స్టేడియంలో జాతీయ ఓబిసి మహాసభ ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు. జానాభా ప్రాతిపదికన బిసిలకు విద్య, ఉద్యోగ, అర్థిక, రాజకీయ, సామాజిక రంగాల్లో రిజర్వేషన్లు అమలు చేయాలని కోరారు. దేశంలో జంతువుల లెక్కలు నమోదు చేస్తున్న పాలకులు 60శాతానికి పైగా ఉన్న బిసిల లెక్కలు నమోదు చేయకపోవడం సిగ్గుచేటన్నారు. ప్రస్తుత పార్లమెంట్ సమావేశాలల్లో బిసి కుల గణన చేపట్టి బిసి మంత్రిత్వశాఖ ఏర్పాటు చేసి దామాషా ప్రకారం రిజర్వేషన్‌లు ప్రవేశపెట్టాలని డిమాండ్‌తో చేపట్టిన మహాసభకు మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాగేశ్వర్‌రావు, దుర్గయ్య, వెంకటేశ్వర్లు, సుధాకర్, మురళీ, తదితరులు పాల్గొన్నారు.

# మిర్యాలగూడ జిల్లా సాధన ప్రతిజ్ఞ

మిర్యాలగూడ రూరల్, ఆగస్టు 5 ప్రభాతవార్త

అన్ని వరులు కలిగియున్న మిర్యాలగూడను జిల్లాగా ఏర్పాటు చేయాలన్న డిమాండ్‌తో శనివారం గణేష్ మార్కెట్ వద్ద ఉన్న అంబేదక్కర్ విగ్రహం వద్ద ప్రతిజ్ఞ సమావేశాన్ని ఈనెల 6న ఏర్పాటు చేసినట్లు ఐక్యవేదిక తెలిపింది. ఉదయం 11గం టలకు ప్రారంభయ్యే కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు, రాజకీయ పార్టీల ప్రతిని ధులు, ప్రజాసంఘాల ప్రతినిధులు వ్యాపారస్తులు, విద్యా సంస్థల నిర్వాహకులు, ఉద్యోగస్థులు, మేధావులు, కవులు, కళాకారులు, కార్మిక సంఘాల ప్రతినిధులు, విద్యార్థి, యువజన మహిళ సంఘాల ప్రతినిధులు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

# రఘునాథపురంలో ఉచిత వైద్యశిబిరం

రాజాపేట, ఆగస్టు 5 ప్రభాతవార్త

రాజాపేట మండలం రఘునాథపురంలో శ్రీసత్యసాయి ట్రస్టు ఫర్ యూనివర్సల్ వెల్ఫేర్ వారి ఆధ్వర్యంలో శుక్రవారం ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. ఈసందర్భంగా ఉచితంగా పరీక్షలు నిర్వహించిన వైద్యులు మందులు అందజేసి సలహాలు ఇచ్చారు. 26మందికి అవసరమైన కంటి అద్దాలను సూచించి అందజేశారు.

# వీఆర్ఏలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

**డిండి ఆగస్టు 5 ప్రభాతవార్త**

వీఆర్ఏలకు తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ అసెంబ్లీలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతూ మండల వీఆర్ఏల సంఘం ఆధ్వర్యంలో మండల తహసీల్దార్ కార్యాలయం వద్ద నిరవధిక సమ్మెను చేపట్టారు. సమ్మె శుక్రవారం నాటికి 12 వ రోజు కు చేరింది. ఈ సందర్భంగా పలువురు సంఘం నాయకులు మాట్లాడుతూ తమ న్యాయమైన డిమాండ్లను ప్రబుత్వం పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలోమండల జే ఏ సి చైర్మన్ నూనె జనార్దన్, వైస్ చైర్మన్ బైరాపురం వెంకటేష్, కన్వీనర్ కామేపల్లి వెంకటయ్య, కో కన్వీనర్ గిరామోని శ్రీను,నల్ల మనోహర్, పేట ప్రసాద్, లక్మమ్మ, పాల్గొన్నారు.

# పెట్రోల్ వినియోగదారులు వివరాలు తెలుసుకోవాలి

**డిండి, ఆగస్టు 5 ప్రభాతవార్త**

వినియోగదారులు పెట్రోల్ బంకులలో కనీస సౌకర్యాల ను అడిగి మరీ పొంద వచ్చు అని పౌర సరఫరాల శాఖ ఎన్ఫోర్స్ మెంట్ డిప్యూటీ తహసీల్దార్ మాచన రఘు నందన్ స్పష్టం చేశారు. శుక్ర వారం ఆయన డిండి లో పెట్రోల్ బంక్ ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రఘునందన్ మాట్లాడుతూ చమరు సంస్థలు వినియోగ దారుల కోసం విధిగా ఉచిత మరుగు దిడ్లు, మంచి నీళ్ళ సౌకర్యం ఏర్పా టు చేయాలని నిర్దేశించాయనీ తెలిపారు. అయితే కొందరు బంకు యాజమానులు బంక్ నిర్వహణ ను తేలిగ్గా తీసుకుని, సేవల్లో నాణ్యత ను గాలికి వదిలేశారన్న విషయం ఆయా బంక్ లను పరిశీలిస్తే స్పష్టంగా అర్థం అవుతుందన్నారు. పెట్రోల్ బంక్ లు వ్యాపారం చేసినా సేవా దృక్పథం కలిగి ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. వాహనాల చక్రాల్లో గాలి కూడా ఉచితంగానే నింపాలని నిర్దేశించారు. ఆయా సేవల్లో ఏ లోపం ఉన్నా బంక్ ల పై వినియోగ దారులు ఫిర్యాదు చేయ వచ్చు అని చెప్పారు. బంక్ లో వినియోగ దారులు నగదు రహిత సేవలను ఉపయో గించు కునేలా సాంకేతకపరమైన సేవలను కూడా అందుబాటులో ఉంచాలనీ ఆదేశించారు.ఈ మేరకు నగదు రహిత లావా దేవి లను నిర్వహించే ఎల్కక్ట్రానిక్ పరికరాలను అవి సరిగా పని చేస్తున్నాయా లేదా అని పరిశీలించారు.

# విద్యుత్ అధికారుల విస్తృత తనిఖీలు

**కొండమల్లేపల్లి, ఆగస్టు 5 ప్రభాతవార్త**

విద్యుత్ డీఈ శ్రీనివాస్ ఆధ్వర్యంలో శుక్రవారం మండల కేంద్రంలో విద్యుత్ విజిలెన్స్ అధికారులు విస్తృత తనిఖీలు నిర్వహించారు. జిల్లాలోని వివిధ మండ లాల నుంచి వచ్చిన అధికారులు 22 బృందాలుగా తనిఖీలు చేశారు. మొత్తం 870 సర్వీసులను తనిఖీ చేయగా వారిలో వివిధ రకాలుగా అక్రమంగా విద్యుత్ను వాడు కుంటున్న 224 మందిపై కేసులు నమోదు చేసినట్లు అధికారులు తెలిపారు. వార ందరికి నిబంధనలక నుగుణంగా జరిమాన విధిస్తామని తెలిపారు. తనిఖీలో ఏడీఏ వెంకన్న, సాగర్ రెడ్డి, డివిజన్ పరిదిలోని వివిధ మండలాల ఏఈలు వెంకటేశ్వర్లు, విజయ్, మురళీకృష్ణ, శ్రీకాంత్రెడ్డి, దేవోజినాయక్, శివప్రసాదిడ్డి, రాజేష్ తదిత రులు పాల్గొన్నారు.

# ఎర్రారంలో తల్లిపాల వారోత్సవాలు

**డిండి, ఆగస్టు 5 ప్రభాతవార్త**

తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా డిండి పట్టణంలో అంగన్వాడీ సిబ్బంది తల్లు లకు, తల్లిపాల గురించి వివరించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ ఎసిడిపిఓ ఖాతీజాబేగం మాట్లాడుతూ బిడ్డపుట్టిన వెంటనే బిడ్డను తల్లివద్దకు చేర్చి తల్లిబిడ్డ చర్మస్పర్శతో ఉంచి ఏమాత్రం ఆలస్యం చేయకుండా గంటలోపే ముర్రుపాలు బిడ్డక ు పట్టాలన్నారు. తల్లిపాలు కాకుండా డబ్బాపాలు ఇవ్వవద్దన్నారు. ముర్రుపాలు తాపించిన బిడ్డకు ఐక్యూ 90%ఎక్కువగా ఉంటుందని ఈ సందర్భంగా తెలిప ారు.పుట్టినప్పటి నుండి ఆరు నెలల వరకు ఏలాంటి ద్రవపదార్థాలను బిడ్డకు తాగించకూడదన్నారు. శ్రీమంతం ఆడపడుచులకు సామూహిక సీమంతాలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్ కళ్లు రేణుకారెడ్డి రాధా రత్నక ుమారి అంగన్వాడీ టీచర్లు తల్లులు గర్భిణులు కిశోర బాలికలు పాల్గొన్నారు.

# మెకానిక్ల సంక్షేమం కోసం కృషి చేస్తా



మాట్లాడుతున్న అధ్యక్షులు మూల రాజిరెడ్డి

**మిర్యాలగూడ క్రైం, అగస్టు 5 ప్రభాతవార్త**

ది ్వచక్రవాహనాల మెకానిక్ల సంక్షేమానికి తనవంతు కృషి చేసా ్తనని అధ్యక్షులు మూల రాజిరెడ్డి అన్నారు. శుక్రవారం జరిగిన సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నికైన రాజిరెడ్డి మాట్లాడుతూ పాలక ప్రభుతా ్వలు మెకానిక్లకు అదునాతన టెక్నాలజీపై అవగాహన శిబిరాలు ఏరా ్పటు చేయాలని, షెడ ్ల ఏరా ్పటుకు బ్యాంక్ రుణాలిచ్చి ప్రోతా ్సహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సూరిబాబు, శ్రీనివాస్, మండాది శ్రీను, పొదిల సైదులు, జకు ్కల యల్ల్యయ్యాయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# యాదగిరిగిగుట్టలో బీర్ల ఆధ్వర్యంలో మోదీ దిష్టిబొమ్మ గద్ధం

**యాదగిరిగుట్ట, ఆగస్టు 5 ప్రభాతవార్త**

యాదగిరిగుట్ట పట్టణంలో శుక్రవారం ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్పార్టీ ఇంచార్జి బీర్ల ఐలయ్య ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా అధిక ధరలపెరుగుదలకు నిరసనగా మోదీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈకార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు, పెద్దలు, ప్రతినిదులు పాల్గొన్నారు.

# సామూహిక కుంకుమార్చన పూజలు భక్తులకు అన్నదానం



అన్నదానం చేస్తున్న మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్

**మిర్యాలగూడ క్రైం, అగస్టు 5 ప్రభాతవార్త**

శ్రావణ శుక్రవారం సందర్భంగా మిర్యాలగూడ పట్టణం హౌజింగ్బోర్డులోని వెంకటేశ ్వరసా ్వమి దేవాలయం, సబ్జైల్ రోడ్డు మహాలక్ష్మి దేవాలయాల్లో ్ల సామూ హిక కుంకుమార ్చన వరలక్ష్మి వ్రత పూజలు నిర ్వహించారు. పెద్ద సంఖ్యలో మహిళ లు హాజరై అమ్మవారికి పసుపు కుంకు చీరలు, గాజులు సమరి ్పంచి మొక ్కలు చెల్లించుకున్నారు. మున్సిపల్ చైర్మన్ భార ్గవ్ ముఖ్యఅతిథిగా హాజరై భక్తులకు అన్న దానం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు పాండురంగయ్య, కోడి వెంక టయ్యయాదవ్, సుబా ్బరావు, చంద్రశేఖర్, దామోదర్రెడ్డి, రంగయ్య, వెంకటేశ ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# యువతి మృతదేహానికి శవ పంచనామా

**మిర్యాలగూడ క్రైం, అగస్టు 5 ప్రభాతవార్త**

మిర్యాలగూడ పట్టణంలోని బాపూజీ నగర్కు చెందిన గోన ప్రవళిక(22) మృత దేహానికి శుక్రవారం శవ పంచనామ చేశా రు. పోలీసులు, రెవిన్యూ అధికారులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. స్థాని క బాపూజీనగర్ నివాసం ఉండే గోనే శ్రీనివాస్రావు యాదమ్మ దంపతుల పెద్ద కుమారె ్త ప్రవళిక బిటెక్ చేసి ప్రైవేట్ జాబ్ చేసో ్తందన్నారు. ఈ క్రమంలో జూన్ 20న తేదిన కుటుంబ సభ్యులతో కలిసి శ్రీశైలం, మదిమడుగుకు వెళ్లిందన్నారు. ప్రవళికకు అదే సమయంలో గుండె నొపి ్ప రాగా దేవరకొండ అసు పత్రికి తరలించగా అప ్పటికే మృతి చెందిందన్నారు. ఈ నేపథ్యంలో కుటుంబ సభ్యులు అమెకు అంత ్యక్రియలు నిర ్వహించి మృతదేహాన్ని పూడి ్చవేసినట్లు తెలి పారు. ఇటీవల అమె సెల్ఫోన్ను పరిశీలించగా పందిరి మహేష్ అనే యువకుడు ప్రేమపేరిట వేధింపులకు గురి చేయడం, అతని నెంబర్ ప్రవళికఫోన్ నుంచి డబు ్బలు వెళ్లినటు ్ల, ఇతర అంశాలను గుర్తించినట్లు తెలిపారు. అ యువకుని వేధింపులతో వతి ్తడికి గురై చనిపోయిందని ఈనెల 3న చందంపేట పోలీసులకు మృతురాలి తండ్రి శ్రీనివాస్రావు ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు యువతిని పూడి ్చపెట్టిన ప్రదేశంలోనే మృతదేహాన్ని బయటకు తీసి పంచనామ చేసినట్లు తహ శీల్దార్ అనిల్కుమార్, అర్ఐ శ్యామ్కుమార్, చందంపేట ఎస్ఐ యాదయ్యలు తెలిపారు.



మృతురాలు ప్రవళిక(ఫైల్ఫోటో)

# పల్లా రాజేశ్వర్రెడ్డిని కలిసిన ఎంపీపీ వంగాల ప్రతాప్రెడ్డి

**పెద్దఅడిశర్లపల్లి,ఆగష్టు05,ప్రభాతవార్త:**

మండల అభివృద్ధి కోరకు రైతు సమన్వయ సమితి రాష్ట్ర అద్యక్షుడు పల్లా రాజేశ్వర్రెడ్డిని ఎంపీపీ వంగాల ప్రతాప్రెడ్డి,టిఆర్ఎస్ పార్టీ మండల అద్యక్షులు పిఏసీఎస్ చైర్మన్ యల్గూరి వల్లపురెడ్డిలు హైదాబాద్లోని రైతు బందు కార్యాలయంలో మర్యాదపురంగా కలిసి ఆయనకు శాలువాతో సన్మానించి పుష్పగుచ్చం అందించారు.ఈ సందర్భంగా పల్లా రాజేశ్వర్రెడ్డి మండలంలోని రైతులకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమాల పథకాలకు ఎలా అమలు జరుగుతున్నాయని అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ అర్వపల్లి సరితనర్సింహ్మా,గోలి యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

# అజ్మాపురంలో ఉచిత కంటి వైద్య శిబిరం

**పెద్దఅడిశర్లపల్లి,ఆగష్టు05,ప్రభాతవార్త:**

దేవరకొండ లయన్స్ క్లబ్ అధ్వర్యంలో పిఏపల్లి మండలంలోని అజ్మాపురంలో శుక్రవారం నాడు ఉచితంగా కంటి వైద్య శిబిరం నిర్వహించారు.ఈ కార్యక్రమన్నికి స్థానిక సర్పంచ్ ఆదిరాల నాగేష్ అద్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జోనల్ చైర్మన్ పగిడిమర్రి శ్రీనివాస్.డిస్టిక్ చైర్మన్ ఎఫ్ ఎం.జె.ఎఫ్.లయన్ డాక్టర్ శ్యామ్సన్,శివకృష్ణ,రామకృష్ణచారి,వస్కుల కృష్ణయ్య,వారి,హబీబ్ పాల్గొన్నారు.

# ఘనంగా కనకదుర్గ అమ్మవారికి వరలక్ష్మి వ్రతాలు



కనకదుర్గ అమ్మవారికి పూజలు నిర్వహిస్తున్న భక్తులు

**తిరుమలగిరి సాగర్, అగస్టు 05, ప్రభాతవార్తః**

తిరుమలగిరి మండల కేంద్రంలో శ్రీకనకదుర్గ అమ్మవారికి శ్రావణ శుక్రవారం వరలక్ష్మి వ్రతాలను మహిళలు ఘనంగా నిర్వహించారు. అధిక సంఖ్యలో భక ్తులు కనకదుర్గ అలయానికి వచ్చి తమ మొక్కులను తీర్చుకున్నారు.

**- పురాతన అలయ చరిత్ర**

తిరుమలగిరి మండల కేంద్రంలో సుమారు 100 సంవత్సరాల పూర్వం కొత్తూరి నరసింహా సేటు అనే భక్తుడికి స్వప్నంలో కనిపించి గుడిని నిర్మించమని చెప్పగా కనకదుర్గామాత అజ్ఞామేరకు గుడిని నిర్మించారు. అప్పటి నుంచి భక్తులు అమ్మల గన్న అమ్మ ముగ్గురమ్మల మూలపటమ్మా అంటూ కోరిన వారి కొంగుబంగారం అంటూ అమ్మవారిని ఎంతో పవిత్రంగా పూజలు నిర్వహిస్తున్నారు. ప్రతి సంవత్సరం ప్రభలతో తిరునాళ్లగా పెద్ద ఎత్తున శ్రావణమాసంలో వచ్చే వరలక్ష్మి వ్రతం రోజు గ్రామ ప్రజలు తమ బంధువులతో కలిసి అనందంగా పూజలు నిర్వహిస్తున్నారు.

**- సంప్రదాయాన్ని కొనసాగిస్తున్న గ్రామ పెద్దలు**

**- సర్పంచ్ శాగం శ్రవణ్కుమార్రెడ్డి**

సంప్రదాయాన్ని గ్రామ పెద్దలు ఇప్పటికి ప్రతి సంవత్సరం శ్రావణమాసంలోని శ్రావణ శుక్రవారం వరలక్ష్మి వ్రతాలు నిర్వహిస్తున్నట్లు సర్పంచ్ శాగం శ్రవణ ్కుమార్రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం సంప్రదాయాన్ని కొనసాగిస్తున్న గ్రామ అర్చకులు చిలకమర్రి మురళీదరాచార్యులు పెద్దల సహాయంతో ప్రతి సంవత్సరం వరలక్ష్మి వ్రతాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మహిళలు అమ్మవారికి చీరలు సారెలు పెట్టుకొని మొక్కులు తీర్చుకుంటారు. శ్రావణమాసం వరలక్ష్మి వ్రతంతో మొదలై ముత్యాలమ్మ పూర్వికుల అనాతి నుంచి వస్తున్న ఈ అచారాన్ని కొనసాగించేందుకు మావంతు కృషి చేస్తామన్నారు. అదేవిధంగా వరలక్ష్మి వ్రతంతో మొదలు పెట్టి గ్రామస్థులంతా గంపలతో చెట్ల కిందకి వనమాసం వెళ్లి వనబోజనాలు వండు కొని పిల్లలతో అనందంగా గడుపుతారు. చివరగా గ్రామ దేవతలు ముత్యాలమ్మ బోనాలు ఘనంగా నిర్వహిస్తామని, అనంతరం మరుసటి రోజు గురు వారం వచ్చే విధంగా చూసుకొని పూరబోనాలతో శ్రావణమాస ఉత్సవాలు ముగిస్తాయన్నారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ శాగం శ్రవణ్కుమార్రెడ్డి దంపతులు, అర్చకులు చిలకమర్రి మురళీధరాచార్యులు, హరిప్రియ దంప తులు చవ్వా నాసర్రెడ్డి, తేలుప్రోలు శ్రీనివాస్, రాపోలు సోమయ్య, అల్లం నాగరాజు, నల్లబోతు సైదులు, సత్యంరెడ్డి, శ్రీను, పద్మ, శ్వేత, లక్ష్మమ్మ తదితరులు ఉన్నారు.

**PUBLIC NOTICE**

The General public hereby informed that **Sri. THATIPAMULA NARSIMULU S/o Sri. THATIPAMULA KISHTAIAH,** aged about 44 years, Occ: Business, R/o H.No.6-10, Jagdevpur, Siddipet Distrct, Telangana State, has approached the Kushaiguda Branch, Shriram City Union Finance Ltd., Hyderabad to obtain Loan by put their documents by way of Mortgage in respect of Schedule of Property to secure the future Liability towards loan amount. If any person or person/s having any objection, right claim, title, interest over the Schedule of property shall approach the undersigned with support of their claim within seven days, failing which the loan amount shall be sanctioned to Sri. THATIPAMULA NARSIMULU and no claim or no objection of any kind thereafter will be entertained.

**SCHEDULE OF THE PROPERTY**

All that the Part and parcel of the Plot, in Survey No.34/ , Municipality Block No.2, admeasuring 131 Sq.yds., or 109.52 Sq.mts., Situated at Gundlapally Village, Yadagirigutta Mandal, Yadadri Bhongir District, Under the Jurisdiction of Registration Sub-Dist: Yadagirigutta and Regn. Dist: Nalgonda, Under Municipality Yadagirigutta, Z.P. Yadadri Bhongir, Telangana State and bounded by: NORTH: Plot of S.Santhosh Reddy, SOUTH: Plot of C.Bhagya Laxmi, EAST: 15' Wide Road, WEST: Open Place of S.Narayana Reddy.

**Sd/- P. SRINIVASA RAO**
**ADVOCATE**
Flat No.A-14, Ground Floor, Srinivasa Heights Apts, Uppal, Hyderabad-39
**Cell: 9346666438**

**PUBLIC NOTICE**

The General public are hereby informed that **Sri. MD. JAHANGEER S/o Sri. YOUSUF,** aged about 48 years, Occ: Business, R/o H.No.2-76, Tajpur Village, Bhongir Mandal, Yadadri Bhuvanagiri District, Telangana State., has approached the Maredpally Branch, Shriram City Union Finance Ltd., Hyderabad to obtain Loan by put their documents by way of Mortgage in respect of Schedule of Property to secure the future Liability towards loan amount. If any person or person/s having any objection, right claim, title, interest over the Schedule of property shall approach the undersigned with support of their claim within seven days, failing which the loan amount shall be sanctioned to **Sri. MD. JAHANGEER** and no claim or no objection of any kind thereafter will be entertained.

**SCHEDULE OF THE PROPERTY**

All that the House Bearing No.2-59 (Assessment No.168), (Gramakantam) Consisting of Four Rooms and Open Place in all admeasuring an extent of 148 Sq.yds., or equivalent to 123.728 Sq.mts., with AC Sheet Roof plinth area 536 Sft., Situated at Tajpur Village and Grampanchayath, Bhongir Mandal, Yadadri Bhuvanagiri District, Telangana State and bounded by: NORTH: House of Rajavelli, SOUTH: House of Nazeema Jamal, EAST: 10' Wide Road, WEST: 10' Wide Road.

**Sd/- P. SRINIVASA RAO**
**ADVOCATE**
Flat No.A-14, Ground Floor, Srinivasa Heights Apts, Uppal, Hyderabad-39
**Cell: 9346666438**

## వచ్చే ఎన్నికలలో బిజెపి అధికారంలోకి రావడం ఖాయం

హుజూర్‌నగర్ ఆగస్టు 05 ప్రభాతవార్త



వచ్చే ఎన్నికలలో బిజెపి పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ఆ పార్టీ రాష్ట్ర నాయకులు గట్టు శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని ఆయన నివాసంలో ఏరా ్పటు చేసిన విలేకరుల స మావేశంలో మాట్లాడారు. ప్రధాని మోడీ, అమిత్‌షా, బండి సంజయ్‌ల నాయకత్వంలో భారతీయ జనతాపార్టీ సంస్థాగతంగా రూపుదిద్దుకుందన్నారు. ప్రతి ఇంటిలో ప్రధాని మోడీ ఫొటో పెట్టుకొనే పరిస్థితి ఉందన్నారు. అ దేవిధంగా వచ్చే నెలలో హుజూర్‌నగర్ నియోజకవర్గంలో భారీ బహిరంగసభ ఉంటుందని, ఈ సభకు రాజ్యసభ సభ్యులు లక్ష్మణ్, విజయశాంతి,ఎమ్మెల్యే రఘునందన్‌రావులు హాజరవుతున్నట్లు తెలిపారు. మునుగోడు నియోజకవర్గంలో జరుగు ఉప ఎన్నికలలో 50వేల పైచిలుకు మెజార్టీతో బిజెపిపార్టీ గెలుస్తుందని అన్నారు. హుజూర్‌నగర్ నియోజకవర్గంలో రూ.100 కోట్లహామీలు ఏమయా ్యయని ఎమ్మెల్యేను ఆయన ప్రశ్నించారు. బిజెపి అధికారంలోకి రాగానే హుజూర్‌నగర్‌ను పోంచర్లగా పేరు మా రుస్తామని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో వేముల శేఖర్‌రెడ్డి, కొణతం ల చ్చిరెడ్డి, ముస్కుల చంద్రారెడ్డి, అబ్బాస్, కోటయ ్య, ఎల్ల ్లయ్య, కోటిరెడ్డి, సత ్యనారాయణ, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, గోపి, సతీష్, నాగేశ్వరావు త ్దితరులు పాల్గొన్నారు.

## తల్లిపాలు బిడ్డకు అమృతంలాంటివి

హుజూర్‌నగర్‌టౌన్ ఆగస్టు 05 ప్రభాతవార్త

తల్లిపాలు బిడ్డకు అమృతంలాంటివని మున్సిపల్ వైస్ చైర్మన్ జక్కుల నా గేశ్వరరావు, డాక్టర్ వనజ అన్నారు. శుక్రవారం స్థానిక ప్రభుత్వ వైద్యశాలలో ఐసిడిఎస్, ఆరోగ్యశాఖ సంయుక్తంగా తల్లిపాల వారోత్సవాల ర్యాలీని నిర్వ హించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తల్లిపాలు బిడ్డకు అమృతంలాంటివని పుట్టిన గంటలోపు ము ర్రుపాలను పిల్లలకు తాపించాలని, దాని వలన జీవితకాలం బిడ్డకు వ్యాధినిరోధకశక్తి పెరుగుతుందన్నారు. త ల్లిపాలలలోని ప్రత్యేక గుణం వలన బిడ్డకు ఊబకాయం, చెవి సంబంధించిన వ్యాధులురావని తెలిపారు. బిడ్డ పుట్టిన 6 నె లల వరకు తప ్పనిసరిగా తల్లిపాలను మాత్రమే ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పిహెచ్‌ఎన్ నూర్జహాన్‌బేగం, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ హేమాదేవి, ఇందిరాల రామకృష్ణ, కౌన్సిలర్‌లు యరగాని గురవయ్యగౌడ్, గాయ త్రి భాస్కర్, అంగన్‌వాడీ టీ చర్లు రేణుక, నాగమణి, సరళ, నర్సింహారావు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా వరలక్ష్మి వ్రతాలు

మేళ్ళచెరువు ఆగస్టు 05 ప్రభాతవార్త

స్థానిక శ్రీఇష ్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామివారి ఆలయంలో, పలు దేవాలయాలలో, భక్తుల గృహాలలో శ్రావణ శుక్రవారం సందర్భంగా శ్రీవరలక్ష్మి వ్రతాలు అత్యంత వైభవంగా జరిగాయి. అన్ని గ్రామా లలో, అన్ని పరిశ్రమల కాలనీలలోగల దేవాలయాలలో శ్రావణ శుక్రవారం సందర్భంగా పంచామృతాభిషేకములు, సామూహిక కుంకుమార ్చనలు, విశేష అర్చనలు, సప్తహారతులు, భజనలు, గుడిసేవలు కన్నుల పండువగా జరిగా యి. ఈ కార్యక్రమాలలో కొంకపాక వెంకటేశ్వరశర్మ, రాధాకృష్ణమూర్తిశర్మ, శి వవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మ, భానుకిరణ్‌శర్మ, నర్సింహాచార్యులు, ప్ర సాదాచార్యులు, మోహనకృష్ణమాచార్యులు, భారీ సంఖ్యలో భక్తులు పాల్గొ న్నారు.

హుజూర్‌నగర్‌రూరల్ .......

మండలంలోని బూరుగడ్డ గ్రామంలో శ్రీశాల్మలీకంద ఆదివరాహ లక్ష్మీనరసింహ వేణుగోపాలస్వామి దేవస్థానంలో రెండవ శుక్రవారం సందర్భంగా స్వామివారికి, గోదా అమ్మవారికి ఉదయాన్నే సుప్రభాతసేవ, ఆరాధన, మహిళ భక్తురాళ్లతో సామూహిక వరలక్ష్మి వ్రతములు, లక్ష్మి అమ్మవారికి పం చామృతాలతో అభిషేకములు, కుంకుమార ్చన, వరలక్ష్మి వ్రతకథ, వా యినములు ఇవ్వడం జరిగింది. తదనంతరం ఆరగింపు, మంగళశాసనం, తీ ర్థప్రసాద వినియోగం కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార ్యనిర్వహణ అధికారి, గ్రామపెద్దలు, భక్తులు, సిబ్బంది పాల్గొ ్గన్నారు.

## ఆలయాలలో శ్రావణ శోభ

నేరేడుచర్లటౌన్ ఆగస్టు 05 ప్రభాతవార్త

శ్రావణమాసం రెండవ శుక్రవారం సందర్భంగా ఆలయాలలో శ్రావణ శోభ స ంతరించుకుంది. స్థానిక విజయదుర్గ ఆలయంలో ఆలయ పూజారి మోలుగు శ్రీనివాసాచారి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్థానిక అన్న పూ ర్ణ విశ్వేశ్వరాలయంలో ఆలయ పూజారి ఉగ్రదండి శివప్రసాద్‌శర్మ ఆధ్వర్యంలో వరలక్ష్మి ్మ వ్రతాలు నిర్వహించారు. ఆలయాలతో పాటు మహిళలు ఆయా గృహాలలో వరలక్ష్మి వ్రతాలు నిర్వహించుకున్నారు. మహిళలు ఒకరికొ కరు వా యినాలు ఇచ్చుకుంటుండంతో ఆలయాలు, గృహాలు సందడితో నె లకొనా ్నయి. భక్తులకు కావలసిన ఏర్పాట్లను ఆలయ కమిటీలు ఏరా ్పటు చేశారు.

## వర్గీకరణతో మాదిగల సమగ్రాభివృద్ధి

నేరేడుచర్లటౌన్ ఆగస్టు 05 ప్రభాతవార్త

ఎస్సీ వర్గీకరణతోనే మాదిగల సమగ్రాభివృద్ధి జరుగుతుందని సిపిఐ జిల్లా కా ర్యవర్గ సభ్యుడు ధూళిపాళ ధనుంజ య నాయుడు అభిప్రాయపడ్డారు. ఆయన శుక్రవారం నేరేడుచర్లలోని తహసిల్దార్ కార్యాలయం వద్ద ఎమ్మార్పీఎస్ మూడవ రోజు రిలే నిరాహార దీక్షలకు సంఘీభావం ప్రకటించి పూలమాలలు వేసిన సందర్భంగా మాట్లాడుతూ న్యాయబద్ధమైన ఎస్సీ వర్గ్ీకరణ బిల్లును త క్షణమే పార్లమెంట్ సమావేశాలలో ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. బిల్లుకు చట్టబద్ధత కల్పించడానికి సిపిఐపార్టీ అండగా ఉంటుందన్నారు. ఈ దీక్షలో ఎ మ్మార్పీఎస్ యూత్ అధ్యక్షులు ఊటూ ్కరి సైదులు, పట్టణ నా యకులు ఇంజమూరి పున్నయ్య, ఎడవెల్లి నాగరాజు, సిద్ధపంగ రామకృష్ణ, మ ంద కా ంతయ్య, బట్టు అకు ్కలు తదితరులు పాల్గొన్నారు.

## మిస్సింగ్ కేసు నమోదు

- యువకుడి ఆచూకీ కోసం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు

చింతపల్లి ఆగస్టు 05 ప్రభాతవార్త

చింతపల్లి మండలపరిధిలోని ధైర్యపురితండాకు చెందిన గండికోట నర్సింహ కు మారుడు కృష్ణయ్య (24) ఈ నెల2వ తేది నుండి కనిపించకపోవడంతో వారి బంధువుల ఇండ్లల్లో, కుటుంబసభ్యుల ఇండ్లల్లో ఆచూకీ కోసం వెతికినప్పటికీ సమాచారం అందకపోవడంతో శుక్రవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో గండికోట కృష్ణయ్య తండ్రి నర్సింహ తన కుమారుడు కనిపిచండంలేదని మిస్సింగ్ కేసుగా ఫిర్యాదు చేశారు. గండికోట నర్సింహ ఇచి ్చన ఫిర్యాదు మేరకు చిం తపల్లి ఎస్‌ఐ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేసు ్తన్నారు.

## ఘనంగా నృసింహుని నిత్య కళ్యాణం

మెఠంపల్లి ఆగస్టు05 ప్రభాతవార్త

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో స్వామివారి నిత్యకళ్యాణం కోవిడ్ నిబంధనలు పాటిస్తూ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆలయంలో ప్రత్యేక పూజలు, అర్చనలు జరిగాయి. కళా ్యణాన్ని తిలకించేందుకు వివిధ ప్రాంతాలనుండి భక్తులు పెద్దసంఖ్యలో హాజరై ప్రత్యేకపూజలు నిర్వహించి స్వామివారి కళ్యాణం, ఊరేగింపు తిలకించి తరించారు. అర్చకులు స్వామివారి కళ్యాణాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించి న అ నంతరం తీర్థప్రసాద వినియోగం తదితర కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువం శిక ధర్మకర్తలు చెన్నూరు మట్టపల్లిరావు, వి జయ్‌కుమార్, ఈవో సిరికొండ నవీన్, అర ్చకులు, భక్తులు పాల్గొన్నారు.

## సిపిఐ రాష్ట్ర 3వ మహాసభలను జయప్రదం చేయండి

దేవరకొండ, ఆగస్టు 05, ప్రభాతవార్త:

సెప్టెంబర్ 4 నుండి 7 వరకు రంగారెడ్డి జిల్లా శంషాబాద్‌లో జరిగే సిపిఐ 3 వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకట్ రెడ్డి పార్టీ నాయకులకు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. శుక్రవారం దేవరకొండ పట్టణంలోని స్థానిక సిపిఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన దేవరకొండ నియోజకవర్గం కౌన్సిల్ సమావేశానికి ముఖ్య అతిథిగా ఆయన హాజరై మాట్లాడారు, ఈ సమావేశం మాజీ ఎమ్మెల్యే, జిల్లా కార్యవర్గ సభ్యులు ఉజ్జిని యాదగిరిరావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి, గిరిజన సమైక్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామావత్ అంజయ్య నాయక్, వెంకటరమణ, పార్లపల్లి కేశవరెడ్డి, తూము బుచ్చిరెడ్డి, కనకాచారి, పోలే వెం కటయ్య, కుంభం జయరాములు, వెంకటయ్య, వెంకటేశ్వర్ రెడ్డి, పాండురంగారెడ్డి, ఎండి మైనోద్దీన్, నూనె రామస్వామి, వల్లమల ఆం జనేయులు తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద ధర్నాలో పాల్గొన్న దేవరకొండ కాంగ్రెస్ యువజన నేతలు

దేవరకొండ, ఆగస్టు 05, ప్రభాతవార్త:

నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదల, పెరిగిన పెట్రోల్, డీజిల్ వంటగ్యాస్ ధరలను తగ్గించాలని, పేద ప్రజలపై అదనపు జీఎస్టి బాదుడును, నిరుద్యోగ సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ, తెలంగాణ యువజన కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు శివసేన రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద నిర్వహించిన ధర్నాలో దేవరకొండ నియోజకవర్గం యువజన కా ంగ్రెస్ నేతలు పాల్గొన్నారు. ధర్నాలో దేవరకొండ ప్రాంతానికి చెందిన నాయకులు కిన్నెర హరికృష్ణ, కొర్ర రామ్ సింగ్ నాయక్, రమేష్ నాయక్, పాండు నాయక్, పానుగంటి శ్రీకాంత్, సుభాష్ నాయక్, బాలకృష్ణ, చరణ్, రమేష్, లక్ష్మణ్, సేవా నాయక్, తిరుపతి, విజయ్, గాంధీ, లచ్చు, వెంకటేష్, జీవన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి శుక్రవారం అన్నదాన కార్యక్రమం

ఆలేరు టౌన్, ఆగస్టు 05, ప్రభాతవార్త:

ఆలేరు పట్టణ కేంద్రంలో శ్రీ కనకదుర్గ దేవాలయంలో ప్రతి శుక్రవారం అన్నదాన కార్యక్రమం ఉంటుందని శ్రీ కనకదుర్గ ఆలయ కమిటీ ఓ ప్రకటన లో తెలుపుతూ, కావున అన్నదాన కార్యక్రమంలో పాల్గొనాలని భక్తులు ఎ వరైనా ఉంటే ఒక వారం మొదలు కమిటీ వారిని సంప్రదించవలసిందిగా, అ న్నదానంకు 3000 రూపాయలు చెల్లించి రసీదు పొందగలరని శ్రీ కనకదుర్గ దేవాలయం కమిటీ సభ్యులు తెలిపారు.

## ప్రజల కోసం పోరాడితే అక్రమ కేసులా

బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి చెన్నమోని రాములు, గుండాల అంజయ్య

దేవరకొండ, ఆగస్టు 05, ప్రభాతవార్త:

దేవరకొండ నియోజకవర్గంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను అర్హులైన నిరుపేదలకు పట్టాలు ఇచ్చి పంపిణీ చేయాలని ప్రజలతో కలిసి పోరాటం చేస్తే అక్రమ కేసులు పెడతారా అని అంటూ భారతీయ జనతా పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి చెన్నమోని రాములు, పట్టణ అధ్యక్షులు గుండాల అంజయ్యలు ప్రశ్నించారు. కాగా డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మూడు సంవత్సరాల కిందట పూర్తయినప్పటికీ శిథిల వ్యవస్థకు గురై, ఆ సాంఘిక కార్యకల్పాలకు అడ్డాగా మారడంతో అర్హులైన నిరుపేదలకు నష్టం జరుగుతుందని పలుమార్లు ఎమ్మార్వో, ఆర్డీవో దృష్టికి సమస్యలను తీసుకువెళ్లిన పట్టించుకోకపోవడంతో ఆగస్టు 1వ తేదీన బిజెపి ఆధ్వర్యంలో ఆర్డిఓ కార్యాలయాన్ని ముట్టడించి ఆ ందోళన చేసిన సంగతి విదితమే, ఈ ఘటనలో పోలీసులు శుక్రవారం 26 మంది బిజెపి నాయకులపై కేసులు నమోదు చేసి అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ తరలించారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ ప్రజల సమస్యలపై పోరాటాలు చేస్తే కేసులు పెట్టడం ప్రజాస్వామ్యాన్ని ఖునీ చేయడమేనని విమర్శించారు. అధికారులు, ప్రజాప్రతినిధులు సమస్యలను ప రిష్కరించాల్సింది పోయి, సమస్యల పరిష్కారానికి పోరాడిన వారిపై అక్రమ కేసులు పెట్టించడం విచిత్రంగా ఉందన్నారు. స్థానిక ఎమ్మెల్యే పోద్బలంతోనే పోలీసులు అక్రమ కేసులు పెట్టి బిజెపి నాయకులను వేధిస్తున్నారని మ ండిపడ్డారు. పోలీసుల అక్రమ కేసులకు భయపడేది లేదన్నారు. ప్రజల పక్షాన పోరాటాన్ని ఆపేది లేదని స్పష్టం చేశారు. అరెస్ట్ అయిన వారిలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి చెన్నమోని రాములు, గుండాల అంజయ్య, జల్దా భాస్కర్, సహదేవ్, వాస్కుల సుధాకర్, చిలక రాజు శ్రీను తదితరులు ఉన్నారు.

## పార్టీ ఫండ్ వసూళ్ల కోసమే ప్రజా సంగ్రామ యాత్ర

ఆలేరు టౌన్, ఆగస్టు 05, ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్షులు బండి సంజయ్ చేపట్టే 3వ ప్రజా సంగ్రమ పాదయాత్ర పార్టీ ఫండ్ కోసంమే అని ఆలేరు ఎమ్మెల్యే ప్రబుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి అన్నారు. స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో రైల్వే అండర్ పాస్ నిర్మాణం కోసం 57 మంది కుటుంబాలకు ఆ స్తి నష్టం జరుగుతుందండంతో శుక్రవారం రోజున వారికీ ఇండ్ల పట్టాలు పంపిణీ చేశారు. అనంతరం విలేకర్ల సమావేశంలో ఈ సందర్భంగా మాట్లాడుతూ, యాదాద్రిలో బండి సంజయ్ ప్రసగం వింటే యాదాద్రి దేవస్థానం కెసిఆర్ కమిషన్ కోసమే నిర్మాణం చేశారాని అన్నారని, షాకావత్ ఏమో అద్భుతంగా ఉందని ప్రశంసించారని, ఒకే పార్టీ నాయకులు ఇలా మాట్లాడరని, అందుకే తొండి సంజయ్ అం టరాని తెలిపారు. కెసిఆర్ దత్తత గ్రామం వాసలమర్రిలో ఏమి జరుగలేదని అన్నారని, వాసలమర్రిలో 76 కుటుంబలకు దళిత బందు అ ందజేశామని, ఆ గ్రామంలో డబుల్ రోడ్డు ఏర్పాటు చేశామని, మొత్తం 426 కుటుంబాలకు 94 మంది కొత్త ఇండ్లు, నిర్మాణం చేశాము అని, ప్రైమరీ స్కూల్, కమిటీ హల్ నిర్మాణం చేశామని తెలిపారు. ప్రజా సంగ్రామ యాత్ర అంటే ఏంటి అని ప్రశ్నించారు. ప్రజల సమస్యలపై మాట్లాడడం లేదు అ న్నారు. పార్టీ నిధులు కేటాయించే యాత్ర అన్నారు. ప్రజల సంగ్రామ యాత్ర ప్రజల కో సమైతే ఒక ఎంపీగా ఈ రాష్ట్రానికి నిధులు తేవండి అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ తహసీల్దార్ జయమ్మ, డిప్యూటీ తహసీల్దార్ వెం కటేశ్వర్లు, మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య, వైస్ చైర్మన్ మోరిగాడి మా ధవి, పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేష్, మోరిగాడి వెంకటేష్, దాసి సంతోష్, పత్తి వెంకటేష్, కుండే సంపత్, ఎండీ ఫయాజ్, మహమూద్,అఖిల పక్ష నా యకులు తునికి దశరథ, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థినికి ఆర్థిక సాయం

నాగారం, ఆగస్టు 5, ప్రభాతవార్త:

నాగారం మండల పరిధిలోని ఫణిగిరి గ్రామానికి చెందిన సంపతి నవ్య విదేశాల్లో ఉన్నత చదువుపై వెళుతున్న సందర్భంగా ఈ పేద విద్యార్థినికి తుంగతుర్తి శాసనసభ్యులు డాక్టర్ కిషోర్ కుమార్ ఆదేశానుసారం టిఆర్ఎస్ నా గారం మండలం పార్టీ అధ్యక్షులు కలెట్లపల్లి ఉప్పలయ్య 30,000 రూపాయలను ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు నాతి మహేష్ శేఖర్ రెడ్డి, రాజు, రాములు, వెంకన్న, లాజర్, శ్రీను యాదగిరి ,వెంకటయ్య సైదులు, సుధాకర్, కృష్ణయ్య, మల్లయ్య ,శ్రీను, ప ద్మయ, వెంకన్న ,పవన్, మధు, జోసెఫ్ తదితరులు పాల్గొన్నారు.

## రాజపేట మండలంలో 118 కేసులు నమోదు

రాజాపేట, ఆగస్టు 5, ప్రభాతవార్త:

రాజాపేట మండలంలోని రాజాపేట, రేణిగుంట, పాము కుంట గ్రామాలలో శుక్రవారం 118 విద్యుత్ కేసులు నమోదు చేసినట్లు ఏఈ నారాయణ తెలిపారు. ఉదయం నుండి సాయంత్రం వరకు డిపిడిఈ సోమశేఖర్, డిపిఏడి అశోక్, డిపిఏఈ సత్యనారాయణ, డివిజన్ ఏడిఈ, సబ్ ఇంజనీర్ 30 సభ్యుల బృందం 795 విద్యుత్ సర్వీసులను ఆకస్మికంగా తనిఖీలు చేశారు. 113 డెవలప్మెంట్ చార్జీలు మరో ఐదు డైరెక్ట్ కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. ఇందులో ఏడు సర్వీసులకు గాను 1,65,000 పెనాల్టీ వేసినట్లు వివరించారు.

## అనాథాశ్రమంలో అన్నదానం

యాదగిరిగుట్ట, ఆగస్టు 5, ప్రభాత వార్త:

రాజపేట మండలం చల్లూరు గ్రామానికి చెందిన ప్రజాసేవ సమితి కన్వీనర్ మాటూరి శ్రీనివాస్ గౌడ్ జన్మదినం సందర్భంగా సమితి సభ్యులు సహృదయ అనాథ ఆశ్రమంలో అన్నదానం నిర్వహించారు. పండ్ల పంపిణీ చేశారు.

## విద్యుత్ ఉద్యోగి అహ్మద్‌ను తిరిగి రాజపేటకు బదిలీ చేయాలి

రాజాపేట, ఆగస్టు 05, ప్రభాతవార్త:

రాజాపేటలో గత కొన్ని సంవత్సరాలుగా చక్కటి విధులు నిర్వర్తించిన విద్యుత్ ఉద్యోగి అహమ్మద్‌ను తిరిగి రాజపేటకు ఏర్పాటు చేయాలని రాజపేట సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, ఇతర పెద్దలు లిఖితపూర్వకంగా శుక్రవారం వినతిపత్రం అందజేశారు. రాజాపేటలో జిల్లా విద్యుత్ అధికారులను కలిసి వినతిపత్రం అందించి తెలుపుతూ అహమ్మద్ బదిలీపై వెళ్లడంతో రాజాపేటలో విద్యుత్ సమస్యలు పెరిగిపోయాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఆడేపు ఈశ్వరమ్మ శ్రీశైలం, ఉపసర్పంచి బెజగం రాజేశ్వర్ గుప్తా, గుర్రం నరసింహులు, లవన్ ,మధు, రాజు తదితరులున్నారు.

## వీఆర్ఏల సమస్యలు సీఎం దృష్టికి తీసుకెళ్తా

రాజాపేట, ఆగస్టు 5 ప్రభాతవార్త:



శుక్రవారం 12వ రోజు తహసిల్దార్ కార్యాలయం ముందు వీఆర్ఏలు నిరవధిక సమ్మెకు మద్దతు తెలిపిన ఉమ్మడి నల్లగొండ జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ చైర్మన్, తెలంగాణ రాష్ట్ర సహకార అపెక్స్ బ్యాంకు వైస్ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి. వీఆర్ఏల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తామని వీఆర్ఏలకు హామీ ఇవ్వడం జరిగింది. వారితోపాటు టిఆర్ఎస్ నాయకులు సట్టు తిరుమలేశ్, పలెపాటి సత్యనారాయణ ఉన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కృష్ణ, వీఆర్ఏ జేఏసీ జిల్లా కో కన్వీనర్ మీసాల జగన్, వీఆర్ఏలు శ్రీను, నరసింహ, రమేష్, మహాలక్ష్మి, చంద్రకళ భవాని, స్వరూప, ఉపేంద్ర, స్రవంతి, మల్లేష్, బాలయ్య, అంజయ్య కిష్టయ్య, శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఇంటి స్థలం వివాదంలో అన్నపై తమ్ముళ్ల దాడి కేసు నమోదు

ఆత్మకూరు ఎస్, ఆగస్టు 05, ప్రభాతవార్త:

అన్న భాగానికి వచ్చిన ఇంటి స్థలంను తమ్ముడు ఆక్రమించడమే కాక అన్నా వదినలపై దాడికి దిగిన సంఘటన మండల కేంద్రంలో గురువారం జరిగింది. బాధితులు స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం మిర్యాల బిక్షం రెడ్డి తన ముగ్గురు కుమారులకు పంచి ఇచ్చాడు. బిక్షం రెడ్డి పెద్ద కుమారుడు చంద్రశేఖర్ రెడ్డి యొక్క స్థలాన్ని చిన్న కుమారుడైన విజయ్ కుమార్ రెడ్డి ఆక్రమించి గడ్డివాము పెట్టాడు. నా స్థలంలో గడ్డివాము ఎందుకు పెట్టావని చంద్రశేఖర్ రెడ్డి మరియు అతని భార్య వనజ కలసి విజయ్ కుమార్ రెడ్డిని అడగగా విజయ్ కుమార్ రెడ్డి అతని రెండో అన్న మల్లికార్జున్‌రెడ్డి కలిసి చంద్రశేఖర్ రెడ్డి మరియు అతని భార్య వనజ పై దాడి చేసి తీవ్రంగా గాయపరిచారు. సమీపంలో ఉన్న నీటి ప్లాస్టిక్ పైప్‌తో తీవ్రంగా కొట్టడంతో తలకు బలమైన గాయం ఐనది శుక్రవారం మిర్యాల వనజ ఇచ్చిన ఫిర్యాదు మేరకు మిరియాల విజయ్ కుమార్ రెడ్డి మల్లికార్జున్‌రెడ్డి ల తో పాటు మరో ఇద్దరిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై యాదవ్ రెడ్డి తెలిపారు. గాయాలైన చంద్రశేఖర్ రెడ్డి సూర్యాపేట ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు.

## 12వ రోజుకు చేరిన వీఆర్ఏల సమ్మె

ఆత్మకూర్(ఎస్), ఆగస్టు 05, ప్రభాతవార్త:

రాష్ట్ర విఆర్ఏ జెఏసి పిలుపు మేరకు సూర్యాపేట జిల్లా ఆత్మకూరు ఎస్ మండల విఆర్ఏల నిరవధిక సమ్మెలో భాగంగా 12వ రోజు వీహెచ్‌పీఎస్ సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు ఎండీ జహీర్ బాబా మాట్లాడుతూ విఆర్ఏల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వీహెచ్‌పీఎస్ నాయకులు క్రిష్ణ, లింగయ్య, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు. టీపీటీఎఫ్ స్టేట్ కౌన్సిలర్ ఎస్‌కేసుభాని మాట్లాడుతూ విఆర్ఏల కోరికలు న్యాయమైనవని, ప్రభుత్వం చాలా తొందరగా పరిష్కరించి వారిని ఆదుకోవాలని కోరారు. టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు వీరన్న మాట్లాడుతూ క్షేత్ర స్థాయిలో గ్రామంలో పని చేస్తున్న విఆర్ఏల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని కోరారు. ఇట్టి కార్యక్రమంలో విఆర్ఏ జెఏసి కో కన్వీనర్ పల్లెల సైదులు, వెంకన్న, మండల అధ్యక్షుడు గాదరి ముత్తయ్య, నాగయ్య, కవిత, సురేఖ, సుభద్ర, మల్సూరు, ఉపేందర్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## తల్లిపాల వారోత్సవాలు

గుండాల, ఆగస్టు 05 ప్రభాతవార్త :

మండలంలోని గంగాపురం గ్రామంలోని అంగన్‌వాడి కేంద్రంలో శుక్రవారం తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక సర్పంచ్ దార సైదులు మాట్లాడుతూ ముర్రు పాల ప్రాముఖ్యతను బాలింతలకు వివరించారు. ఈ కార్యక్రమంలో సిడిపిఒ జోష్న, సూపర్‌వైజర్ యాక్ పాషబేగం, టీచర్లు యాదలక్ష్మి, ఫరీదాబేగం, రేణుక తదితరులు పాల్గొన్నారు.

### పచ్చి రొట్టె ఎరువులతో భూసారం పెంపు నేరుగా విత్తే పద్ధతిపై అవగాహన

పెన్‌పహాడ్, ఆగస్టు 05, ప్రభాతవార్త:

మండల పరిధిలోని దుపహాడ్ గ్రామంలో పచ్చిరొట్ట ఎరువు జీలుగ, నేరుగా విత్తే వరి పంటలపై జిల్లా వ్యవసాయ అధికారి డి.రామారావు నాయక్ రైతులకు శుక్రవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు మితిమీరిన రసాయనిక ఎరువులు, పురుగు మందుల వాడకం వల్ల భూములు పంటల సాగుకు పనికి రాకుండా పోతోందని పంట పెట్టినా దిగుబడులు రాక రైతులు నష్టపోతున్నారని ఇలాంటి పరిస్థితుల్లో జీలుగ, జనుము పిల్లిపెసర పంటలను సాగుచేసి పచ్చిరొట్టగా మార్చుకుని పొలాన్ని సారవంతం చేసుకుని పంటలో అధిక దిగుబడులు సాధించుకోవాలి అన్నారు. అలాగే మామిడి జానకి రాములు వ్యవసాయ క్షేత్రంలో వరి పంట సాగులో నేరుగా విత్తే పద్ధతి (డ్రమ్ సీడర్ )పై లాభాలు, కూలీల అవసరం లేకుండా నేరుగా విత్తు కుంటే కూలీల ఖర్చు తగ్గించు కోవచ్చని పంట 15రోజులు ముందు కోతకు వస్తుందని తెలిపారు. అదే విధంగా దుపహాడ్ రైతు వేదిక నందు హరితహారంలో భాగంగా మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కృష్ణ సందీప్,పంచాయితీ కార్యదర్శి విజయ్, ఎఇవో గోపి, రైతులు జనకిరాములు, స్టూడెంట్స్ జగదీష్, శ్రీకాంత్, శివ శంకర్, రితీశ్ ఒమన్ కుమార్, హర్ష వర్ధన్ రెడ్డి, చెరుకుపల్లి ధనలక్ష్మి, గుండు శ్రీదేవి, నాగమణి, ఏడుకొండలు, రవి తదితరులు పాల్గొన్నారు.

## కార్పోరేట్ చేతుల్లోకి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు

ఆత్మకూరు ఎస్, ఆగస్టు 05, ప్రభాతవార్త:

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల పాలన కార్పొరేట్‌ల చేతుల్లో చేరడంతో ప్రజాస్వామ్యం ప్రజా సమస్యలు కనుమరుగవుతున్నాయని లిబరేషన్ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి ఆరోపించారు. శుక్రవారం మండల పరిధిలో నెమ్మికల్ గ్రామంలో జరిగిన జిల్లా కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. దేశ స్వాతంత్ర సమరంలో సంబంధం లేకుండా దూరంగా ఉన్న బీజేపీ ఆర్ఎస్ఎస్ పార్టీలు రాజకీయ లబ్ది కోసం ఇప్పుడు దేశ భక్తిని ప్రదర్శిస్తున్నాయన్నారు. కమ్యూనిస్టులు చట్ట సభల్లో లేక పోవడం వలన ప్రజా సమస్యలపై మాట్లాడేవారు లేకుండా పోయారన్నారు. సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఈ నెల 1 నుండి 15వరకు గ్రామాల స్థాయిలో ప్రజా సమస్యలపై చైతన్య కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. ఈ నెల 8న క్విట్ ఇండియా పేరుతో అన్ని జిల్లా కేంద్రాల్లో ప్రదర్శనలు నిర్వహిస్తున్న అన్నారు. 15వ తారీఖున అన్ని గ్రామ శాఖలో జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. ప్రజా సమస్యలను పట్టించుకోకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రాజకీయాలు చేస్తున్నాయని హామీలను పట్టించుకోకుండా వివరిస్తున్న తీరుని ప్రజలకు వివరించేందుకు సిపిఎం పార్టీ కార్యక్రమాలు చేపడుతున్న అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి, జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి, నెమ్మది వెంకటేశ్వర్లు, పోలిశెట్టి నాగేశ్వరరావు దండ వెంకటరెడ్డి, అవిరే అప్పయ్య మట్టపల్లి సైదులు, వేల్పుల వెంకన్న మట్టపల్లి సైదులు కోట గోపి, సత్యం శంకర్ రెడ్డిలు పాల్గొన్నారు.

## వరద ఉధృతికి కొట్టుకుపోయిన రోడ్డు

నిలిచిపోయిన రవాణా సౌకర్యం

గుండాల, ఆగస్టు 05 ప్రభాతవార్త :



కుండపోత వర్షాలతో వరద ప్రవాహం పెరిగి గుండాల, నూనెగూడెం గ్రామాల వద్ద కాజ్‌వే వద్ద రోడ్డు తెలిపోయింది. గత వారం రోజుల క్రితం కురిసిన వర్షాలకు తెగిపోయిన గండిని స్థానిక ప్రజాప్రతినిధులు ఎంతో చెమటోడ్చి పూడ్చిన గండి సైతం బుధవారం రాత్రి కురిసిన బారీ వర్షాలతో తిరిగి కొట్టుకుపోయింది. రెండు గ్రామాల ప్రజలు రవాణా సంబంధాలు తెగిపోయాయి. ఫలితంగా నూనెగూడెం గ్రామ ప్రజలు మండల కేంద్రానికి రావాలంటే సుమారు 20 కిలోమీటర్లు తిరిగి వెళ్లాల్సిన దుస్థితి తెలకొంది. ఇప్పటికైన సంబందిత అధికారులు స్పందించి తరచు తెగిపోతున్న గుండాల నూనెగూడెం గ్రామాల మధ్య పక్కా ప్రణాళికతో కాజ్‌వే నిర్మించాలని సిపిఎం మండల కార్యదర్శి మద్దెపురం రాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## పేద మధ్య తరగతి ప్రజల జీవనం అస్తవ్యస్తం

భువనగిరి, ఆగస్టు 5 ప్రభాతవార్త:

పేద మధ్య తరగతి ప్రజల జీవన విధానాన్ని పెంచిన డిజిల్, పెట్రోల్, గ్యాస్, నిత్యవసర ధలు అస్తవ్యస్తంగా చిన్నాభిన్నంగా చేశాయని మున్సిపల్ ఫ్లోర్ లీడర్ పోత్నక్ ప్రమోద్‌కుమార్, మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్ పేర్కొన్నారు. పట్టణంలోని జగ్జీవన్‌రాం చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరికి నిరసిస్తూ నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు చదువుకోవాలన్నా విద్యా సమాగ్రిపై కూడా జిఎస్‌టి మోపి విద్యార్థుల జీవితాలతో చలగాటం ఆడుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు పడిగెల రేణుక ప్రదీప్, ఈరపాక నర్సింహ, సలావుద్దిన్, కోళ్ల దుర్గాభవాని గంగాదర్, ఎస్సి విభాగం అధ్యక్షులు దర్గాయి హరిప్రసాద్, ఎ న్‌ఎస్‌యుఐ అధ్యక్షులు మంగ ప్రవీణ్, షేక్ మజార్, పాష బబ్లూ, కొల్లూరి రాజు, అందె నరేష్, దర్గాయి దేవేందర్, గ్యాస్ చిన్న, ఖలీల్, లింగం, హరిరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఇచ్చిన మాట తప్పిన కేసీఆర్

-బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు సంకినేని వెంకటేశ్వరరావు

పెన్ పహాడ్, ఆగస్ట్ 05, ప్రభాత వార్త:



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ విఆర్ఏలకు ఇచ్చిన మాటను తప్పారని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు సంకినేని వెంకటేశ్వరరావు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం వద్ద గత 12 రోజులుగా తమ సమస్యల పరిష్కారానికి నిరవధిక సమ్మె చేస్తున్న విఆర్ఏలకు పార్టీ తరుపున సంఘీభావం తెలియజేసి మాట్లాడారు కేసీఆర్ తెలంగాణ రాష్ట్ర ఉద్యమ సమయంలో పార్టీ అధికారంలోకి వస్తే కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్ ఉద్యోగాలను తొలగించి అందరిని పర్మినెంట్ చేస్తానని ఇచ్చిన హామీని మరిచారని ఇలాంటి ప్రభుత్వాన్ని కట్ట కట్టి గంగనదిలో పడవెయ్యాలని అన్నారు. ఉప ఎన్నికలు వచ్చినప్పుడే కేసీఆర్‌కి హామీలు గుర్తుకు వస్తాయని సెక్రటేరియట్ను కూల్చి వేసిన తాను ప్రగతి భవన్‌కు ఫామ్ హౌస్కు తిరగడానికి వందల కోట్ల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారని ఆరోపించారు. తమ హక్కుల కోసం సమ్మె చేస్తున్న కార్మికులను పట్టించుకోక పోగ ఉన్న ఉద్యోగాలను తొలగించిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందని అందుకు నిదర్శనమే ఉపాధి హామీ పథకంలో విధులు నిర్వహించే ఫీల్డ్ అసిస్టెంట్లనని అన్నారు. తమ పార్టీ అధికారంలోని వస్తే విఆర్ఏల డిమాండ్లు అమలు చేస్తామని తెలిపారు. వెంటనే వీఆర్ఏలకు పే స్కేల్ అమలు చేయాలని, 57 సంవత్సరాలు పైబడిన వారి స్థానంలో కుటుంబ సభ్యులకు ఒకరికి ఉద్యోగం కల్పించాలని, వారికి పదోన్నతులు కల్పించాలని డిమాండ్ చేశారు. అనంతరం లింగాల, గూడెపుకుంట తండా, గ్రామాలకు చెందిన వివిధ పార్టీలకు చెందిన కార్యకర్తలు పార్టీలో చేరగా పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి సలిగంటి వీరేందర్, మండల పార్టీ అధ్యక్షులు పోకల రాములు, మండల ఇన్చార్జి పోకల వెంకటేశ్వర్లు, కార్యదర్శి నకిరేకంటి వెంకన్న, నాయకులు రంగినేని విజయ్ కుమార్, రాపర్తి వెంకన్న,హబీబ్, మల్సూర్ గౌడ్, శశిధర్ రెడ్డి, చామకూరి వెంకటేష్,గాయం వెంకటరెడ్డి, కన్నెకంటి ఈశ్వరయ్య, శివ, వీఆర్ఏల సంఘం జిల్లా జేఏసీ చైర్మన్ గోబీ నర్సయ్య, మండలాధ్యక్షులు పఠాన్ జానీ పాషా,మద్దెల మధు, పద్మ, వెంకటయ్య, ప్రభాకర్, రాములు, రామకృష్ణ, యాదగిరి, జానయ్య, జానీ భాష, రాణి ,లక్ష్మి, పిచ్చమ్మ, ఎల్లమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

మోటకొండూర్, ఆగస్టు 05 ప్రభాతవార్త :

మండల పరిధిలోని మేడికుంటపల్లి గ్రామంలో లబ్దిదారులు పన్నాల లక్ష్మమ్మ రూ.60 వేల చెక్కును శుక్రవారం ఎంపిటిసి పన్నాల అంజిరెడ్డి, సర్పంచ్ పన్నాల బాయమ్మ ఆధ్వర్యంలో పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో పాల సంఘం చైర్మన్ దశరథరెడ్డి, టిఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు నర్సిరెడ్డి, వార్డు సభ్యులు రంగు పెంటమ్మ, టిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## భాదితునికి ఆర్థిక సహాయం

చిట్యాల రూరల్, ఆగస్టు 5 ప్రభాతవార్త



మండల పరిధిలోని చిన్నకాపర్తి గ్రామానికి చెందిన మలిదశ తెలంగాణ ఉద్యమ నాయకులు గుండెబోయిన పర్వతాలు రెండు కాళ్లు పనిచేయకపోవడంతో చికిత్స చేయించుకోవడానికి ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారు. శుక్రవారం నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే, ఉద్దీపన చైర్మన్ వేముల వీరేశం భాదితుడిని పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. రూ. 5 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. పర్వతాలును ఆసుపత్రికి తీసుకెళ్లాలని స్థానిక నాయకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో చిట్యాల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కాటం వెంకటేశం, ఉపసర్పంచ్ ఆవుల రమేష్, గ్రామశాఖ అధ్యక్షుడు ఆవుల సుందర్, బట్టు అయిలేష్ యాదవ్, ఎద్దులపూరి కృష్ణ, దేశపాక రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో వరలక్ష్మి వ్రతం

నడిగూడెం, ఆగస్టు 5 ప్రభాతవార్త

మండల కేంద్రమైన నడిగూడెం, చుట్టుపక్కల గ్రామాల్లో వరలక్ష్మి వ్రతం వేడుకలు శుక్రవారం ఘనంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. శ్రావణ మాసంలో పౌర్ణమికి ముందు వచ్చే శుక్రవారం ఈ వ్రతాన్ని జరుపుకుంటారు. మహిళలు వేకువజామున తలంటు స్నానాలను ఆచరించి ఇంటి గుమ్మాలకు మామిడి తోరణాలను అలంకరించి లక్ష్మీదేవిని పూజించారు. సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, సిరి సంపదలు కలగాలని అమ్మవారిని ప్రార్థించారు. అమ్మవారికి నైవేద్యాన్ని సమర్పించారు. ముత్తయిదువులను పిలిచి వాయినాలను సమర్పించారు. తీర్థప్రసాదాల వినియోగంతో కార్యక్రమాలు ముగిశాయి. మహిళలు ఎంతో భక్తిశ్రద్ధలతో కార్యక్రమాలను చేపట్టారు.

## మానవాళి భవిష్యత్‌కు మొక్కల పెంపకం చాలా కీలకం

కోదాడ రూరల్, ఆగస్టు 5 ప్రభాతవార్త



ప్రతి ఒక్కరు మొక్కలు నాటడంతో పాటు వాటిని సంరక్షించే బాధ్యత తీసుకోవాలని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని 15వ వార్డులో హరితహారం కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే మల్లయ్యయాదవ్ మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హరితహారానికి సిఎం కెసిఆర్ అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. చెట్లు పెరగడం వలన వాతావరణ కాలుష్యం తగ్గి స్వచ్ఛమైన వాతావరణం, పర్యావరణం ఏర్పడుతుందని ఆయన తెలిపారు. చెట్లు మానవ మనుగడకు దోహదం చేస్తాయన్నారు. అడవులతోనే ప్రకృతి సమతుల్యత సాధ్యమన్నారు. ప్రతి ఒక్కరు మొక్కలు నాటడంతో పాటు వాటిని సంరక్షించే బాధ్యత తీసుకోవాలన్నారు. ప్రపంచం ఎదుర్కొంటున్న అతి పెద్ద సమస్య పర్యావరణమని ఆయన పేర్కొన్నారు. ప్రజా ఉద్యమంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని సిఎం తీసుకువచ్చారన్నారు. ఇది ప్రభుత్వం, ఆయా శాఖల బాధ్యత మాత్రమే కాదని, మన చుట్టూ కూడా చెట్లు అవసరం ఉన్నదని, అందుకూ వీధి వీధికి చెట్లు పెట్టాలన్నది ప్రభుత్వ లక్ష్యమన్నారు. ప్రతి ఒక్కరు సామాజిక బాధ్యతగా మొక్కలు నాటి వాటి సంరక్షణకు కృషి చేయాలని ఆ యన తెలిపారు. వర్షాలు సమృద్ధిగా కురవాలంటే చెట్లు, అడవులు పె ంచాలన్నారు. తల్లిదండ్రులు వారి పిల్లలకు చిన్నతనం నుండే మొక్కల ప్రాధాన్యతను తెలుపుతూ పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్‌రెడ్డి, వార్డు కౌన్సిలర్ షఫీ, ఆర్‌వో విజయేందర్‌రెడ్డి, సోమన్న, నాగరాజు, వార్డు అధ్యక్షులు బొడ్డ శ్రీను, టిఆర్ఎస్ నాయకులు చింతల నాగేశ్వరరావు, ఎండి ఫిరోజ్, ఆరిఫ్, మహముది, షేక్. రఫీ, రహీం, యాసిన్ తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక తనిఖీ నివేదికను బహిరంగపరచాలి

మునగాల, ఆగస్టు 5 ప్రభాతవార్త

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో 2019 నుండి 2021 వరకు గత మూడు సంవత్సరాలుగా నిర్వహించిన పనులకు వ్యయానికి సంబంధించి గురువారం ఎంపిడిఓ కార్యాలయం నందు నిర్వహించిన 13వ సామాజిక తనిఖీలో బయటపడిన అవినీతి అక్రమాల పూర్తి నివేదికను బహిర్గతం చేయాలని శుక్రవారం సిపిఐ, ఎఐఎస్ఎఫ్, ఎఐవైఎఫ్‌ల ఆధ్వర్యంలో ఎంపిడివో వెంకటేశ్వర్లుకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా సిపిఐ పట్టణ కార్యదర్శి జక్కుల వీరశేఖర్ మాట్లాడుతూ ప్రతి గ్రామపంచాయితీ పరిధిలో నిర్వహించిన సామాజిక తనిఖీ నివేదికలో వెల్లడైన అవినీతి అక్రమాలు, గ్రామపంచాయితీ నోటీస్ బోర్డుపై బహిర్గతం చేయాలని, అవినీతి అక్రమాలకు పాల్పడిన సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుని వారి నుండి నిధులు రికవరీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాసర్ల రాజేష్, జి. శివ, మల్సూరు, ముస్తఫా, గోపి, అభి, సాయి తదితరులు పాల్గొన్నారు.

### విఆర్ఎల సమ్మెకు మద్దతు:

మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని విఆర్ఎలు చేపట్టిన నిరవధిక సమ్మెకు సిపిఐ, ఎఐఎస్ఎఫ్, ఎఐవైఎఫ్ నాయకులు శుక్రవారం సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా సమ్మె శిబిరాన్ని సందర్శించి వారి దీక్షకు మద్దతు తెలిపి వారి సమస్యలు పరిష్కరించాలని తహసీల్దార్ కృష్ణానాయక్‌కు వినతిపత్రం అందజేశారు.

## మండలంలో ప్రారంభమైన వానాకాలం వరి నాట్లు

నడిగూడెం, ఆగస్టు 5 ప్రభాతవార్త



ఈ ఏడాది జూలై మాసంలోనే ఆశించిన వర్షాలు కురిసి భూగర్భ నీటిమట్టం పెరగడంతో పాటు సాగర్ ఎడమ కాలువకు నీటిని విడుదల చేయడంతో వానాకాలం వరి నాట్లు వేయడం ప్రారంభించారు. వ్యవసాయ బావులు, బోర్లు, చెరువుల కింద, సాగర్ ఎడమ కాలువ పరిధిలోని గ్రామాల్లో వరి నాట్లు ఊపందుకున్నాయి. ఈ ఏడాది అదునులోనే నారుమళ్ల పోసి దుక్కులు సిద్ధం చేసుకున్నారు. ఆగస్టు 15 నాటికి పూర్తి స్థాయిలో నాట్లు వేసేందుకు రైతులు చర్యలు చేపట్టారు. విత్తనాలు అందుబాటులో ఉండడంతో ముందుగానే నారుమళ్లు పోశారు. మండలంలోని చాకిరాల, శ్రీరంగాపురం, రత్నవరం, వల్లాపురం, సిరిపురం, నారాయణపురం, నడిగూడెం తదితర గ్రామాల్లో నాట్లు వేస్తున్నారు. కూలీల కొరత కారణంగా కొంత జాప్యం జరుగుతుంది. కొందరు రైతులు యంత్రాల సహాయంతో నాట్లు వేస్తుండగా మరికొందరు కూలీలను ఉపయోగిస్తున్నారు. అదునులో నాట్లు వేస్తే ఆశించిన దిగుబడి పొందవచ్చని రైతులు భావిస్తూ పనులు వేగవంతం చేశారు. గత ఏడాది వానాకాలం, యాసంగిలో పంట దిగుబడి వచ్చినప్పటికీ ప్రభుత్వం కొనుగోలు చేయని కారణంగా దళారీలకు అమ్మి రైతులు తీవ్రంగా నష్టపోయారు. పెట్టిన పెట్టుబడి కూడా పూడని పరిస్థితి నెలకొంది. ఈ ఏడాది అదునులో నాట్లు వేస్తున్నందున ఆశించిన పంట దిగుబడి వచ్చే అవకాశం ఉండడంతో ప్రభుత్వం కొనుగోలు చేసి నష్టపోకుండా చూడాలని పలువురు రైతులు పేర్కొంటున్నారు.

## ప్రాజెక్టులను నిర్మించిన ఘనత కాంగ్రెస్‌దే

నడిగూడెం, ఆగస్టు 5 ప్రభాతవార్త



దేశంలో ఎన్నో ప్రాజెక్టులను నిర్మించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందని ఎంపిటిసి గుండు శ్రీనివాస్, మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఏపూరి సుధీర్ అన్నారు. సాగర్ ఎడమ కాలువకు మొదటి సారిగా నీరు విడుదల చేసి 55 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా శుక్రవారం సాగర్ కాలువలో పూలను వేసి అభిషేకాలు చేపట్టారు. దివంగత ప్రధాని ఇందిరా గాంధీ నీటిని విడుదల చేసిన సంగతి గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలు, రైతుల సంక్షేమానికి కృషి చేసిందన్నారు. చెరువుల నిర్మాణం, పరిశ్రమల ఏర్పాటు, రైతుల అభివృద్ధికి ఎన్నో పథకాలు ప్రవేశపెట్టి సమర్థవంతంగా అమలు చేసిన ఘనత కాంగ్రెస్‌దే దక్కుతుందన్నారు. కేంద్రంలోని బిజెపి పాలన పట్ల ప్రజలు విశ్వాసం కోల్పోయారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు యలకా వెంకటరెడ్డి, గుండు మహేందర్, భిక్షం, రామకృష్ణ, వంశీ, చారి, శ్రీరామ్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## విఆర్ఏల వినూత్న నిరసన

మునగాల, ఆగస్టు 5 ప్రభాతవార్త

తమ సమస్యలు పరిష్కరించాలని గత 12 రోజులుగా సమ్మె చేస్తున్న విఆర్ఎలు శుక్రవారం వినూత్న నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విఆర్ఎలు తహసీల్దార్ కార్యాలయం ముందు పరిసరాలను ఊడ్చి శుభ్రం చేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పలువురు విఆర్ఎలు మాట్లాడుతూ సిఎం కెసిఆర్ అసెంబ్లీ వేదికగా ఇచ్చిన హామీలన్నింటిని తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల విఆర్ఎల సంఘం నాయకులు, విఆర్ఎలు పాల్గొన్నారు.

## చెక్కుల పంపిణీ

నడిగూడెం, ఆగస్టు 5 ప్రభాతవార్త

మండలంలోని బృందావనపురం గ్రామంలో శుక్రవారం సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పిఎసిఎస్ చైర్మన్ పుట్టా రమేష్, ఎంపిటిసి గోలి సునీత, గ్రామశాఖ అధ్యక్షుడు కాసాని ఉపేందర్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం పేదల సంక్షేమానికి ఎన్నో పథకాలను ప్రవేశపెట్టి ప్రయోజనం కల్పిస్తుందన్నారు. ఆపదలో ఉన్న వారికి సిఎం రిలీఫ్ ఫండ్ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు అనంతుల ఆంజనేయులు, సీతయ్య, అంతయ్య, నర్సిరెడ్డి, యల్లయ్య, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చాడ కిషన్‌రెడ్డి జన్మదిన వేడుకలు

కనగల్, ఆగస్టు 5 ప్రభాతవార్త

టిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి చాడ కిషన్‌రెడ్డి 47వ జన్మదిన వేడుకలను శుక్రవారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. టిఆర్ఎస్ నాయకులు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన ఆ భగవంతుని దీవెనలతో నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో ఉండాలని, కెసిఆర్, మంత్రి జగదీశ్వర్‌రెడ్డి ఆశీస్సులతో ఉన్నత పదవులు అధిరోహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు ఎస్‌కె లతీఫ్, బోయినపల్లి జామయ్య, పోలే వెంకటాచారి, పోలే వెంకటాద్రి, ఎర్రమాద ప్రభాకర్‌రెడ్డి, మారగోని అంజయ్య, కత్తుల రమేష్, మండలి పరమేష్, గోన వాసురావు, కర్నాటి మల్లేష్, బల్గూరి సతీష్, కట్టా శ్రీను, చింతల బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తల్లిపాల వారోత్సవాలు

చండూరు రూరల్, ఆగస్టు 5 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రం – 7లో శుక్రవారం తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ టీచర్ సునీత మాట్లాడుతూ తల్లిపాల ప్రాముఖ్యత, ఆవశ్యకత గురించి వివరించారు. బిడ్డ పుట్టిన వెంటనే బిడ్డకు ముర్రుపాలు పట్టించాలన్నారు. ఈ పాల వలన పిల్లల్లో రోగనిరోధక శక్తి పెరుగుతుందన్నారు. ప్రతి ఒక్క బాలింత తమ పిల్లలకు ఆరు నెలల వరకు కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని, ఆరు నెలల తరువాత తల్లిపాలతో పాటు ఇతర ఆహారాన్ని అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో చిలుకూరి రాధ శ్రీనివాస్, గర్భిణీలు, బాలింతలు, పిల్లల తల్లులు పాల్గొన్నారు.

## ముత్యాలమ్మ తల్లి ఆలయానికి ఆర్థిక సహాయం

మునుగోడు, ఆగస్టు 5 ప్రభాతవార్త

మండల పరిధిలోని కొంపల్లి గ్రామంలోని ఎస్సీ కాలనీలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీశ్రీశ్రీ ముత్యాలమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి తన వంతు సహాయంగా టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నారబోయిన రవి ముదిరాజ్ శుక్రవారం రూ. 10,116 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి అనంత వీణ స్వామిగౌడ్, మాజీ సర్పంచ్ జీడిమెట్ల నర్సింహ, జీడిమెట్ల మల్లేష్, పిచ్చయ్య, వెంకటయ్య, సురేష్, సైదులు, భిక్షం, మల్లయ్య, సైదులు, నాగార్జున, శివకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

పెద్దవూర, ఆగస్టు 5 ప్రభాతవార్త

మండల పరిధిలోని సమ్మక్క సారక్క గుడి సమీపంలో గల పుష్కర ఘాట్ వద్ద గుర్తు తెలియని వాహనం ఢీకొని గుర్తు తెలియని మహిళ మృతి చెందిన సంఘటన శుక్రవారం చోటుచేసుకుందని ఎస్ఐ పరమేష్ తెలిపారు. సుమారు 35 సంవత్సరాల వయస్సు గల గుర్తు తెలియని మహిళ గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. స్థానికుల సమాచారం మేరకు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నాగార్జునసాగర్ ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. మృతురాలి ఆచూకీ తెలిసిన వారు వివరాలను స్థానిక స్టేషన్‌లో సమాచారం అందించాలన్నారు.

## అంగరంగ వైభవంగా విగ్రహ ప్రతిష్టా మహోత్సవాలు

నిడమనూరు, ఆగస్టు 5 ప్రభాతవార్త

నిడమనూరు మండల కేంద్రంలో ముత్యాలమ్మ, ఈదమ్మ దేవత, పోతురాజుల విగ్రహ ప్రతిష్టా మహోత్సవాలు శుక్రవారం ఘనంగా భక్తిశ్రద్ధలతో అంగరంగ వైభవంగా నిర్వహించారు. గురువారం రాత్రి నుండి పూజా కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. విగ్రహాలను గ్రామ పుర వీధుల గుండా ఊరేగింపుగా ఆలయానికి తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం నాగార్జునసాగర్ ఎమ్మెల్యే నోముల భగత్, ఎమ్మెల్సీ ఎంసి కోటిరెడ్డిలు ప్రతిష్టా మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆలయ అర్చకులు వారికి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. రాష్ట్రంలో పంటలు బాగా పండాలని, రైతులు సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవార్లను వేడుకున్నారు. ప్రతిష్టా మహోత్సవాల సందర్భంగా బంధుమిత్రుల రాకతో గ్రామంలో పండుగ పూట మరింత సందడి నెలకొంది. అనంతరం తీర్థప్రసాదాల వినియోగం, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో ఎంపిపి బొల్లం జయమ్మ, డిసిసిబి డైరెక్టర్ విరిగినేని అంజయ్య, ఎస్ఐ శోభన్‌బాబు, ఉన్నం చిన్నవీరయ్య, నల్లబోతు వెంకటేశ్వర్లు, వెంకటయ్య, దాసు, బొల్లం రవి, మురళి, జానయ్య, కిషన్, పీరయ్య, ఈశ్వర్, సైదులు, సతీష్, నర్సయ్య, కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు, భక్తులు పాల్గొన్నారు.

## వీఆర్ఏల సమస్యలను పరిష్కరించాలి

-రేషన్ డీలర్ల సంఘం మండల అధ్యక్షుడు మల్లేష్‌యాదవ్

చందంపేట, ఆగస్టు 5 ప్రభాతవార్త:

మండల కేంద్రంలో వీఆర్ఏలు నిర్వహిస్తున్న నిరవధిక సమ్మెకు చందంపేట మండల డీలర్ల సంఘం అధ్యక్షుడు మల్లేష్‌యాదవ్ శుక్రవారం అక్కడికి వెళ్లి మద్దతు తెలిపారు. ఆయన మాట్లాడుతూ గ్రామంలో పనిచేసే వీఆర్ఏల సమస్యను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఆయన అన్నారు. అదేవిధంగా వారు చేస్తున్నటు వంటి సమ్మెకు పూర్తిగా మా మద్దతు ఉంటుందని ఆయన అన్నారు. వారు చేస్తున్న పనికి సరిపడా జీతాన్ని ప్రభుత్వం వెంటనే జీవో జారీ చేయాలని పేస్కేల్ వర్తింప చేయాలని అర్హులైన వారికి వారసత్వ ఉద్యోగాలు కల్పించాలని ఆయన అన్నారు. గ్రామస్థాయి ఉద్యోగాలు చేప్పించి వారి వెట్టిచాకిరి చేయిస్తున్నారని అలాంటి వారికి ఉద్యోగ భద్రత కల్పించకపోవడం బాధాకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం వీఆర్ఏల సమస్యలను ఉంటే వెంటనే వారి డిమాండ్లను పరిష్కరించే దిశగా చర్యలు చేపట్టాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వీఆర్ఏలు పాల్గొన్నారు.

## మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలి

నల్లగొండ టౌన్, ఆగస్టు 5 ప్రభాతవార్త:

హరితా శుక్రవారం కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ కమిషనర్ డా. కెవి.రమణాచారి, వార్డు కౌన్సిలర్ ఆలకుంట్ల రాజేశ్వరీమోహన్‌బాబు, మున్సిపల్ సిబ్బందితో కలిసి ఒకటవ వార్డులో మొక్కలను నాటి, నీటిని పెట్టడం జరిగింది. ఈ సందర్భంగా కమీషనర్ డాక్టర్ కెవి.రమణాచారి మాట్లాడుతూ ప్రతి శుక్రవారం మున్సిపల్ సిబ్బంది, పట్టణంలోని వార్డు ప్రజలు విధిగా మొక్కలను నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలని తెలిపారు. ఈ కార్య క్రమంలో డిఈ వెంకన్న, ఏఈ దిలీప్‌భార్గవ్, ఏసిపి నాగిరెడ్డి, హరితాహారం మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చాడ కిషన్‌రెడ్డి జన్మదిన వేడుకలు

నల్లగొండ టౌన్, ఆగస్టు 5 ప్రభాతవార్త:

నల్లగొండ పట్టణంలోని ఆర్అండ్‌బి గెస్ట్‌హౌస్ నందు టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి చాడ కిషన్‌రెడ్డి 47వ జన్మదినం సందర్భంగా కార్యకర్తలు, అభిమానులు బాణాసంచా కాల్చి కేక్ కట్ చేసి రాబోవు రోజుల్లో ఉన్నత పదవులు చేపట్టాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు మాజీ ఎంపిపి నారబోయిన భిక్షం, మాజీ మండల అధ్యక్షుడు ఎద్దుల్ల అరుణాకర్‌రెడ్డి, కల్వకుంట్ల శ్రీనివాస్‌రెడ్డి, పంతంగి లింగయ్య, మారుతి ప్రకాష్, భానుప్రసాద్, నారి నర్సింహ, అయితగోని సత్యనారాయణ, బషీర్, ఇంద్ర, ఆంజనేయులు, రాజాలింగం, పాపయ్య, బక్కయ్య, స్వామి, కంచర్ల శ్రవణ్‌గౌడ్, కత్తుల వంశీ, పెరిక దివాకర్, కొండాపురం అరుణ్, రమేష్, లింగస్వామి, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# అన్ని పాఠశాలల్లో స్వతంత్ర వజ్రోత్సవాలు

**నల్లగొండ టౌన్, ఆగస్టు 5 ప్రభాతవార్త:**

ఆజాధిక అమృత మహోత్సవంలో భాగంగా ప్రతి ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాల 75 సంవత్సరాల స్వతంత్ర వజ్రోత్సవాలను అమలు చేయాలని జిల్లా విద్యాధికారి బొల్లారం భిక్షపతి అన్నారు. ప్రభుత్వ ఆదేశాలనుసారం ఇట్టి కార్యక్రమాలకు సంబంధించిన ప్రైవేట్, ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు సెయింట్ ఆల్ఫాన్సెస్ ఉన్నత పాఠశాలలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా ఈనెల 8వ తేదీ నుండి 22వ తేదీ వరకు ప్రభుత్వం నిర్దేశించిన కార్యక్రమాలు నిర్వహించాలి. ఇందులో చేయవలసినవి పాఠశాలలను ముస్తాబు చేసి విద్యార్థులకు వ్యాసరచన, వ క్తృత్వం, పాటలు, ఏకపాత్రాభినయం ప్రభాత భేరి జెండా వందనం మొదలుగునవి షెడ్యూల్ ప్రకారం నిర్వహించి విద్యార్థుల్లో జాతీయ స మైక్యతను పెంపొందించాలి. ప్రతి పాఠశాల షెడ్యూల్ ప్రకారం విద్యార్థులందరికి గాంధీ మహాత్ముని సినిమా స్థానిక థియేటర్‌లో చూపించాలి. ఇట్టి కార్యక్రమంలో సెక్టోరియల్ అధికారులు, మండల విద్యాధికారులు, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ప్రిన్సిపల్స్ హాజరైయ్యారు.

# జిల్లా ఏర్పాటుకు జైకొట్టిన జనం

**-90శాతం ప్రజలు జిల్లా ఏర్పాటుకు అనుకూలంగా ఓటు**

**వేములపల్లి, ఆగస్టు 5 ప్రభాతవార్త:**

మిర్యాలగూడ జిల్లా ఏర్పాటుకు అవసరమైన అన్ని అవకాశాలు ఉన్నా అమలుకు నోచుకోక పోవడంతో ప్రతి ఒక్కరి మదిలో నిరాశ అలుముకుని ఉంది. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం అవతరణ అనంతరం జిల్లా పునర్విభజనలో మిర్యాలగూడ జి ల్లాగా ఏర్పడుతుందని అందరూ ఆశించారు. దాంతో నాటి నుండి నేటి వరకు మిర్యాలగూడ జిల్లా ఏర్పాటు ఆకాంక్ష అలా కొనసాగుతునే ఉంది. అందులో భాగంగా గత వారం రోజుల నుండి మిర్యాలగూడ జిల్లా ఏర్పాటు చే యాలనే డిమాండ్ రోజురోజుకు పెరిగింది. మిర్యాలగూడ జిల్లాగా ఏర్పాటు చేయాలని కోరుతూ జిల్లా సాధన సమితి పేరుతో వివిధ కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. మొట్టమొదటిసారిగా సంతకాల సేకరణ ప్రజాభిప్రాయ సే కరణకు పూనుకున్న శెట్టిపాలెం గ్రామస్తులను వారు అభినందించారు. కార్యక్రమంలో బూసిరెడ్డి వెంకటరెడ్డి, బొడ్డు వీరయ్య, మాజీ ఎంపిటిసి చిరుమర్రి రమణయ్య, మాజీ సర్పంచ్ ఇరిగి వెంకటయ్య, కోడిరెక్క సైదులు, ఇరిగి సైదులు, పెద్దమట్టయ్య, లక్ష్మీనర్సు, పున్నమ్మ, రాంబాబు, నాగలక్ష్మి తదితరులు పా ల్గొన్నారు.

# రెవిన్యూ గ్రామ సహాయకుల డిమాండ్లను పరిష్కరించాలి

**వేములపల్లి, ఆగస్టు 5 ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రెవిన్యూ గ్రామ సహాయకుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని వేములపల్లి తహశీల్దార్ టి.వెంకటేశం కోరారు. శుక్రవారం మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం ఎదుట వీఆర్ఏల నిరసన సమ్మెకు మద్దతు ప్రకటించి మాట్లాడారు. రెవెన్యూశాఖలో ఏళ్ల తరబడి గ్రామస్థాయిలో పనిచేస్తున్న వీఆర్ఏల చాలీచాలని వేతనాలతో ఇబ్బందులు ప డుతున్నారన్నారు. వీఆర్ఏల వేతనాలు పెంచి వారి జీవితాల్లో వెలుగులు నింపాలన్నారు. ఈ కార్యక్రమంలో డిటి నిర్మలాదేవి, ఏఎస్ఓ దీప, జెఆర్ఏ ఇమ్రాన్, జైపాల్‌రెడ్డి, నరేష్, మమ్మద్అలీ, జానీ, మస్తాన్, గయాజ్, రాధా, ఈ దమ్మ, సోములు తదితరులు పాల్గొన్నారు.

# ఇండియన్‌పాలిటీ:

**రాజ్యాంగ ప్రవేశిక:**

ప్రవేశిక రాజ్యాంగానికి ఉపోద్ఘాతం, పీఠిక, మాతృక వంటిది.

భారత రాజ్యాంగం ప్రవేశికతో ప్రారంభమవుతుంది.

1946, డిసెంబరు 13న రాజ్యాంగ పరిషత్‌లో జవహర్‌లాల్‌నెహ్రూ ప్రవేశపెట్టిన లక్ష్యాలు ఆశయాల తీర్మానం ప్రవేశికకు మూలాధారం.

భారతదేశ సామాజిక, ఆర్థిక, రాజకీయ, సాంస్కృతిక పునాదులను ఆధారం చేసుకుని, భవిష్యత్తులో మన రాజ్యాంగం సాధించాల్సిన లక్ష్యాలు, ఆశయాలను రాజ్యాంగ నిర్మాతలు భారత రాజ్యాంగ పీఠికలో పొందుపరిచారు.

**ప్రవేశికకు ప్రేరణ:**

**అమెరికా రాజ్యాంగం:**

రాజ్యాంగ ప్రవేశికను అమెరికా నుంచి గ్రహించారు.. అమెరికా రాజ్యాంగం కూడా ప్రవేశికతోనే మొదలవుతుంది.

ఫ్రెంచి విప్లవం: ప్రవేశికకు మూలాధారమైన స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం, న్యాయం అనే భావనలను ఫ్రెంచి విప్లవం నుంచి తీసుకోవడం జరిగింది.

రష్యా విప్లవం: సాంఘిక, ఆర్థిక, రాజకీయ న్యాయం అనే ఆదర్శాలను రష్యా విప్లవం నుంచి సంగ్రహించాం.

లక్ష్యాల తీర్మానం: జవహర్‌లాల్ నెహ్రూ అందించిన చారిత్రక లక్ష్యాల, ఆశయాల తీర్మానం రాజ్యాంగ రూపకర్తల ప్రవేశికను రూపొందించడంలో దిక్సూచిలా పనిచేసింది.

**ప్రవేశిక:**

భారతదేశ ప్రజలమైన మేము భారతదేశాన్ని సర్వసత్తాక, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య, గణతంత్ర రాజ్యంగా నిర్మించుకోవడానికి పౌరులందరికీ

-సాంఘిక, ఆర్థిక, రాజకీయ న్యాయాన్నిన, భావప్రకటన, విశ్వాసం, ధర్మం ఆరాధనల్లో స్వాతంత్ర్యాన్ని చేకూర్చడానికి,

-వారందరిలో వ్యక్తి గౌరవాన్ని, జాతి ఐక్యతను, అఖండతను సంరక్షిస్తూ సౌభ్రాతృత్వాన్ని పెంపొందించడానికి సత్యనిష్ఠపూర్వకంగా తీర్మానించుకుని 26, నవంబరు 1949న మన రాజ్యాంగ పరిషత్తులో పరిగ్రహించి, శాసనంగా రూపొందించుక్ను ఈ రాజ్యాంగాన్ని మాకు మేము సమర్పించుకుంటున్నాం..

**ప్రవేశిక అర్థవివరణ:**

భారత రాజ్యాం ప్రవేశికను నాలుగు విభాగాలుగా విభజించి అధ్యయనం చేయవచ్చు.

1. అధికారానికి మూలం: భారత ప్రజలమైన మేము చిత్తశుద్ధితో ఈ రాజ్యాంగాన్ని రూపొందించి, అంగీకరించి, చట్టరూపంగా మాకు మేము సమర్పించుకుంటున్నాం. దీని ప్రకారం భారత రాజ్యాంగం ప్రజలకు బాధ్యత వహించే వ్యవస్థను రూపొందించింది. అన్ని ప్రభుత్వ వ్యవస్థల అధికారానికి మూలం ప్రజలు.

2. ప్రభుత్వ స్వరూపం: సార్వభౌమ, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య, గణతంత్రగా పేర్కొన్నారు.

**సార్వభౌమాధికారం:**

భారతదేశం 1947, ఆగస్టు 15న సర్వస్వతంత్ర దేశంగా అవతరించింది. దీని ప్రకారం మన దేశ అంతరంగిక వ్యవహారాల్లో ఇతర దేశాలు జోక్యం చేసుకోకూడదు. ప్రపంచ దేశాలతో స్నేహం, శాంతి, విశ్వమానవ సౌభ్రాతృత్వం కోసం ఐక్యరాజ్యసమితిలో మనం సభ్యత్వం తీసుకున్నాం. అంతర్జాతీయ సంస్థల్లో భారతదేశం సభ్యత్వం తీసుకున్నప్పటికీ భారతదేశ సార్వభౌమత్వానికి ఎలాంటి ఆటంకం ఉండదు.

**సామ్యవాదం:**

1955లో ఆవడి జాతీయ కాంగ్రెస్ సమావేశంలో సామ్యవాద తరహా ప్రజాస్వామ్యం తమ లక్ష్యం అని మన తొలి ప్రధాన మంత్రి జవహర్‌లాల్ నెహ్రూ ప్రకటించారు. ఇందిరాగాంధీ ప్రభుత్వం 1976లో 42వ రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా ప్రవేశికను సవరించి సామ్యవాద అనే పదాన్ని రాజ్యాంగానికి చేర్చింది. దీనిని సోవియేట్ యూనియన్ నుంచి తీసుకున్నారు. సామ్యవాదం అంటే ఆర్థిక న్యాయాన్ని, సమానత్వాన్ని సాధించి, వనరులను సామాజిక ప్రయోజనాలకు వినియోగించడం.

1982లో సుప్రీంకోర్టు డి.ఎస్.నకార వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా కేసులో తీర్పుచెబుతూ, ఆర్థిక, సాంఘిక, జీవన ప్రమాణాల అసమానతలను రూపుమాపడం, కార్మికులందరికీ పుట్టినప్పటి నుంచి చనిపోయేంత వరకు సరైన జీవన ప్రమాణాన్ని సమకూర్చడమే సామ్యవాద లక్ష్యం.

లౌకిక:

ఇందిరాగాంధీ ప్రభుత్వం 1976లో 42వ రాజ్యాంగ సరవణ చట్టం ద్వారా లౌకిక అనే పదాన్ని రాజ్యాంగానికి చేర్చింది. ప్రభుత్వ వ్యవహారాల్లో మత ప్రమేయం లేని రాజ్యాన్ని లౌకిక రాజ్యం అంటారు. దీని ప్రకారం రాజ్యానికి అధికార మతం అంటూ ఉండదు. మత వ్యవహారాల్లో రాజ్యం తటస్థంగా ఉంటుంది. ప్రభుత్వ విద్యాలయాలు, ప్రభుత్వ ధనసహాయం పొందే విద్యాలయాల్లో మతబోధన నిషేధం. మనదేశం అనాదికాలం నుంచి మత సామరస్యాన్ని అనుసరిస్తుంది. భారతదేశం బౌద్ధ, జైన మతాలకు పుట్టినిల్లు. విభిన్న మతాలు మనదేశంలో ఉన్నాయి.

ఎస్.ఆర్. బొమ్మై కేసులో సుప్రీంకోర్టు తీర్పునిస్తూ లౌకికతత్వం అనేది భారత రాజ్యాంగ మౌలిక లక్షణమని పేర్కొంది.

**ప్రజాస్వామ్యం:**

అబ్రహం లింకన్ అభిప్రాయం ప్రకారం ప్రజాస్వామ్యం అంటే ప్రజల చేత, ప్రజల కొరకు, ప్రజల యొక్క ప్రభుత్వం. ఆర్టికల్ 326 ప్రకారం మనదేశంలో 18 ఏళ్లు నిండిన వయోజనులందరికీ కుల, మత, జాతి, వర్గ, లింగ వివక్షతో సంబంధం లేకుండా సార్వత్రిక వయోజన ఓటు హక్కు కల్పించారు. నిర్దిష్ట కాల పరిమితిలో ఎన్నికలు నిర్వహించి, ప్రజలు ఎన్నుకున్న ప్రజాప్రతినిధుల ద్వారా బాధ్యతాయుతమైన ప్రభుత్వాన్ని ఏర్పాటుచేస్తున్నారు. ఈ ప్రక్రియలో ప్రజల విశ్వాసం మేరకే ప్రభుత్వాలు మనుగడ కొనసాగుతుంది. దీనిలో ప్రజలే పాలకులు, ప్రజలే పాలితులు. ప్రజాస్వామ్య ప్రక్రియ ద్వారా ప్రజలు పౌరులుగా ఎదుగుతారు.

1952లో జరిగిన తొలి లోక్‌సభ సార్వత్రిక ఎన్నికల్లో 17.32 కోట్లమంది ఓటర్లు పాల్గొన్నారు. 16వ లోక్‌సభ ఎన్నికల నాటికి వారి సంఖ్య 83 కోట్లకు చేరింది.

**గణతంత్ర రాజ్యం:**

భారతదేశం 1950, జనవరి 26న గణతంత్ర రాజ్యంగా అవతరించింది. దీని ప్రకారం సర్వోన్నతాధికారం ప్రజలకు, ప్రజలు ఎన్నుకున్న ప్రతినిధులకు ఉంటుంది. రాజ్యాధినేత వారసత్వంగా కాకుండా, నిర్ణీత పదవీ కాలానికి ప్రత్యక్ష లేదా పరోక్ష పద్ధతిలో ఎన్నికవుతారు.

**రాజకీయ వ్యవస్థ లక్ష్యాలు:**

ప్రజలందరికీ సాంఘిక, ఆర్థిక, రాజకీయ న్యాయాన్ని అందించడానికి స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం అనే ఆదర్శాలను రాజ్యాంగంలో పొందుపరిచారు. శ్రేయస్సుకు ప్రాధాన్యం ఇవ్వడం వీటి లక్ష్యం.

సామాజిక న్యాయాన్ని సాధించే అంశాలను-ప్రాథమిక హక్కుల్లోనూ, ఆర్థిక న్యాయాన్ని సాధించే అంశాలను -ఆదేశిక సూత్రాల్లోనూ, రాజకీయ న్యాయాన్ని సాధించే అంశాలను ఎన్నికల ప్రక్రియలోనూ పొందుపరిచారు.

**చట్టం అమలు తేదీ:**

1949 నవంబరు, 26న రాజ్యాంగాన్ని ఆమోదించటం జరిగింది. కొన్ని అంశాలు నవంబరు 26 నుంచే అమల్లోకి రాగా మిగతావి 1950, జనవరి 26 నుంచి అమల్లోకి వచ్చాయి.

**ప్రవేశికలోని ఆదర్శాలు:**

**స్వేచ్ఛ:**

ప్రజాస్వామ్య మూల స్థంబాల్లో స్వేచ్ఛ కీలకమైంది. ప్రతి పౌరుడికి ఆలోచనలో, భావ ప్రకటనలో, విశ్వాసంలో,ఆరాధనలో స్వేచ్ఛ ఉండాలి. స్వేచ్ఛ పరిమితులు,నిర్భంధాలు లేకుండా పరిపూర్ణ వ్యక్తి వికాసానికి అవసరమైన పరిస్థితులను కల్పించడం. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 19లో 6 రకాల స్వేచ్ఛ,స్వాతంత్ర్యాలను పొందుపరిచారు.

**సమానత్వం:**

పుట్టుకతో మానవులంతా సమానమే. అన్ని రకాల అసమానతలను, వివక్షలను రద్దు చేసి ప్రతి వ్యక్తి తనను తాను అభివృద్ధి పరచుకోవడానికి అవసరమైన అవకాశాలను కల్పించడమే సమానత్వం.

**సౌభ్రాతృత్వం:**

సౌభ్రాతృత్వం అంటే సోదర భావం అని అర్థం. పౌరుల మధ్య సంఘీభావం, పరస్పర సోదర భావం, గౌరవ భావం ఉండాలి. 1948, డిసెంబరు 10న ఐరాస విశ్వ మానవ హక్కుల ప్రకటనలో పేర్కొన్న సౌభ్రాతృత్వం భావన ఆధారంగా సార్వజనీన సోదర భావాన్ని పెంపొందించే ఉద్దేశంతో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ సౌభ్రాతృత్వం అనే భావనను ప్రవేశికలో పొందుపరిచాలని ప్రతిపాదించారు. రాజ్యాంగంలోని 4వ భాగంలో ఉన్న ఆదేశిక సూత్రాల్లో ఆర్టికల్ 51 ప్రకారం ప్రపంచ దేశాల మధ్య సౌభ్రాతృత్వాన్ని, స్నేహ భావాన్ని పెంపొందించడానికి కృషి జరుగుతుంది.

**జాతీయ ఐక్యత, సమగ్రత:**

దేశంలోని ప్రజలు కలిసి ఉండటానికి, దేశ సార్వభౌమత్వాన్ని కాపాడటానికి, జాతీయ ఐక్యత తప్పనిసరి.

సమగ్రత అనే పదాన్ని 1976లో 42వ రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా ఇందిరాగాంధీ ప్రభుత్వం ప్రవేశికలో పొందుపరిచింది. సమగ్రత ప్రజల మధ్య జాతీయ భావాన్ని పెంపొందిస్తుంది.

మనదేశంలో 1970వ దశకంలో అనేక ప్రాంతాల్లో ప్రాంతీయవాదం, వేర్పాటువాదం తలెత్తాయి. వీటి ఫలితంగా సమగ్రత అనే పదాన్ని ప్రవేశికకు చేర్చారు. దీని ప్రకారం భారత సమాఖ్య నుంచి ఏ ఒక్క ప్రాంతం లేదా రాష్ట్రం విడిపోవడానికి వీల్లేదు. ఐక్యత, సమగ్రతల ప్రధాన లక్ష్యం వేర్పాటు వాదాన్ని ఖండించటం.

ప్రవేశిక రాజ్యాంగంలో అంతర్భాగమా ? కాదా?

ప్రవేశిక రాజ్యాంగంలో అంతర్భగమా? కాదా? అనే అంశంపై సుప్రీం కోర్టు వివిధ సందర్భాలలో వేర్వురుగా తీర్పునిచ్చింది.

**బెరుబారికేసు:**

బెరుబారి భారత్, పాకిస్థాన్ మధ్య ఉన్న ఒక ప్రాంతం. ఈ భాగాన్ని భారత్, పాక్ మధ్య మార్పిడి విషయంలో వచ్చిన విభేదాల విషయమై అప్పటి భారత రాష్ట్రపతి డాక్టర్ బాబూ రాజేంద్రప్రసాద్ ఆర్టికల్ 143(1) ప్రకారం సుప్రీంకోర్టు సలహాలు కోరారు. ప్రవేశిక రాజ్యాంగంలో అంతర్భాగం కాదని సుప్రీంకోర్టు తీర్పునిచ్చింది.

**కేశవానంద భారతి కసు వర్సెస్ కేరళ రాష్ట్రం 1973:**

ఈ కేసులో సుప్రీంకోర్టు తీర్పునిస్తూ ప్రవేశికను రాజ్యాంగంలో అంతర్భాగంగా పేర్కొంది. ఆర్టికల్ 368 ప్రకారం పార్లమెంట్ రాజ్యాంగాన్ని సవరించవచ్చునని, అయితే రాజ్యాంగ మౌలిక స్వరూపందెబ్బ తినకూడదని పేర్కొంది. న్యాయ సమీక్షను రాజ్యాంగంలోని మౌలిక అంశంగా సుప్రీంకోర్టు పేర్కొంది.

**ఎల్ఐసీ ఆఫ్ ఇండియా కేసు:**

ఈ కేసులో సుప్రీం కోర్టు తీర్పునిస్తూ ప్రవేశికను రాజ్యాంగంలో అంతర్భాగంగా పునరుద్ఘాటించింది.

**ప్రవేశికపై ప్రముఖుల వ్యాఖ్యానాలు:**

ప్రవేశిక రాజ్యాంగానికి ప్రాణం, ఆత్మ లాంటిది -డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్

ప్రవేశిక అనేది మన కలలకు, ఆలోచనలకు రాజ్యాంగంలో వ్యక్తీకరించుకున్న అభిమతం- అల్లాడి కృష్ణస్వామి అయ్యర్?

ప్రవేశిక అనేది రాజ్యాంగ నిర్మాతల ఆశయాలను, లక్ష్యాలను తెలుసుకోవడానికి ఒక తాళం చెవి లాంటిది. - జె.డయ్యర్

ప్రవేశిక అనేది రాజ్యాంగానికి కీలక సూచిక లాంటిది. అలాంటి సూచికలు సాధారణంగా పాశ్చాత్య రాజ్య వ్యవస్థలో ఉంటాయి. ఇవి భారత రాజ్యాంగంలో ఉన్నందుకు నేను పులకించి గర్వపడుతున్నాను - ఎర్నెస్ట్ బార్కర్

ప్రవేశిక రాజ్యాంగంలో అంతర్భాగం కాదు-మహవీర్ త్యాగి

ప్రవేశిక రాజ్యాంగంలో అంతర్భాగం-డాక్టర్ బాబు రాజేంద్రప్రసాద్

ప్రవేశిక రాజ్యాంగానికి ఒక గుర్తింపు పత్రం లాంటిది-ఎమ్.ఎ.పాల్కీనా

భారత రాజ్యాంగ ప్రవేశిక అమెరికా స్వతంత్ర ప్రకటనలా రాజ్యాంగ ఆత్మ ప్రాణం, రాజకీయ వ్యవస్థ, స్వరూపం , పవిత్ర నిర్ణయాన్ని తెలియజేస్తుంది. విప్లవం తప్ప మరొకటి దీనిని మార్చలేదు- జస్టిస్ హిదయతుల్లా

రాజ్యాంగ ప్రధానాంశాల లక్షణ సారం- మధోల్కర్

ప్రవేశిక ఒక నిశ్చితమైన తీర్మానం, హామీ-జవహర్‌లాల్ నెహ్రూ.

## యాదాద్రిలో భక్తి శ్రద్ధలతో వరలక్ష్మీ వ్రతం, స్వాతి నక్షత్ర వేడుకలు



వరలక్ష్మీవ్రత పూజల్లో ఆలయ ఈఓ గీత.

**యాదగిరిగుట్ట, ఆగస్టు 5 ప్రభాతవార్త**

యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహ్మాస్వామి వారి ఆలయంలో శుక్రవారం శ్రీస్వామి వారి జన్మనక్షత్రం స్వాతి వేడుకలు, వరలక్ష్మి వ్రతం పూజలు ఘనంగా జరిగాయి. ఈసందర్భంగా శతఘటాభిషేకం, శ్రీస్వామి వారి ప్రత్యేక పూజలు జరిగాయి. వరలక్ష్మి వ్రతం విశేషాలను ఆలయ ప్రదానార్చకులు నల్లంథీఘల్ లక్ష్మి నరసింహ్మాచార్యులు వివరించారు. ఈఓ గీత, ఎఈఓ దోర్భల భాస్కరశర్మ, ఇతర అధికారులు, అర్చకులు పాల్గొన్నారు.

## ఉప ఎన్నికలు కోరుకునేది సిఎం కేసిఆర్ : బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్



ప్రజలు స్వాగతం పలుకుతున్న దృశ్యం..

**బీబీనగర్, ఆగస్టు 5 ప్రభాతవార్త**

ఉప ఎన్నికలను కోరుకునేది సిఎం కేసిఆర్ అని మళ్లీ వాళ్లే ఉప ఎన్నిక ఎవరు కోరుకున్నారని ప్రశ్నించడం చేస్తూంటే దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉన్నాయని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ అన్నారు. మూడో విడత ప్రజా సంగ్రామ యాత్రలో భాగంగా నాలుగో రోజు బీబీనగర్ మండలంలోని బట్టుగూడెం గ్రామంలో జరిగిన యాత్రలో ఆయన మాట్లాడుతూ మునుగోడు ఉప ఎన్నికల్లో గెలిచేది బిజెపిని అన్నారు. ఎంపీ కోమటిరెడ్డి మాతో చట్‌లో ఉనాన్రని నేను అనలేదని, అనని మాటను అన్నట్లుగా చూపించడం సరికాదన్నారు. నాగార్జున సాగర్, దుబ్బాక, హుజూరాబాద్‌లో ఉప ఎన్నికల్లో ఆరు నెలలు చొప్పున కేసిఆర్ టైంపాస్ చేశారని, ఇప్పుడు మనుగోడు ఉప ఎన్నికల్లో మీ్ల అదే టైంపాస్ చేస్తాడన్నారు. బట్టుగూడెం గ్రామంలో బిజెపి నాయకులు అంబెపు తరుణ్‌రెడ్డి ఆధ్వంర్యంలో పెద్ద ఎత్తున వివిధ పార్టీల నుంచి బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ సమక్షంలో చేరారు. బీబీనగర్ మండలం బట్టుగూడెం నుంచి పోచంపల్లి మండలం పెద్దరావులపల్లి గ్రామానికి పాదయాత్ర కొనసాగుతున్న క్రమంలో బట్టుగూడెం, పెద్దరావుపల్లి మధ్యన ఉన్న మూసీ కాలుష్యపు నీళ్లను బాటిల్‌లో పట్టి చూపించారు. మూసీ కాలుష్యంతో నీళ్లతో వేసిన వరి నాట్లను ఆయన ఈ సందర్భంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విషతుల్యమైన మూసీ జలాలతో మూసీ పరివాహక ప్రాంత ప్రజలు ఎన్నో రోగాల భారిన పడుతున్నారని, మూసీ ప్రక్షాళనతో పేరుతో రాష్ట్ర ప్రభుత్వం రూ.కోట్లు దండుకుటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మహాసంగ్రామ పాదయాత్ర సహా ప్రముఖ జిట్టా బాలక్రిష్ణారెడ్డి బిజెపి రాష్ట్ర నాయకులు గూడూరు నారాయణరెడ్డి, రాష్ట్ర నాయకులు గూడూరు నారాయణరెడ్డి, బిజెపి జిల్లా అధ్యక్షులు పివి.శ్యామ్‌సుందర్‌రావు, బిజెపి మండల అధ్యక్షులు సుర్కంటి జంగారెడ్డి బిజెపి రాష్ట్ర, మండల, గ్రామాల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# 210 కేజీల గంజాయి స్వాధీనం

**కోదాడ క్రైమ్, ఆగస్టు 5 ప్రభాతవార్త**

ప్రభుత్వ నిబంధనల మేరకు అక్రమంగా రవాణా చేస్తున్న 210 కెజిల గంజాయిని వాహన తనిఖీల సందర్భంగా పట్టుకుని స్వాధీనం చేసుకున్నట్లు డిఎస్పీ వెంకటేశ్వరరెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన స్థానికంగా మాట్లాడుతూ పట్టణ పరిధిలోని దుర్గాపురం క్రాస్‌రోడ్డు వద్ద గురువారం సాయంత్రం పట్టణ ఎస్ఐ నాగభూషణరావు తన సిబ్బందితో వాహనాలను తనిఖీ చేస్తుండగా విజయవాడ వైపు నుండి హైద్రాబాద్ వైపుకు ఇన్నోవా కారులో అక్రమంగా తరలిస్తున్న 210 కిలోల గంజాయిని పట్టుకుని కారు డ్రైవర్ మహారాష్ట్రం, పూణెకు చెందిన నీలేష్ సుభాష్ లండ్గేను అదుపులోకి తీసుకున్నామన్నారు. మాస్టర్ డిగ్రీ పూర్తి చేసి ఉద్యోగం లేక నిరుద్యోగిగా ఉంటున్న నీలేష్ సుభాష్ తన భార్య, బిడ్డలను పోషించుకోవడానికి కారు డ్రైవర్‌గా వచ్చే సంపాదన సరిపోక ఆర్థిక ఇబ్బందులతో భాదపడుతున్నాడన్నారు. ఈ క్రమంలో ఆకాష్ ఉత్తమ్‌రావు చౌహాన్ పరిచయంతో ఆంధ్రప్రదేశ్‌లోని అరకు నుండి పూణెకు గంజాయిని అక్రమంగా రవాణా చేస్తున్నానని, నువ్వు అట్టి గంజాయి ఉన్న కారును పూణెకు తీసుకువస్తే రూ. 10 వేలు ఇస్తానని ఆశ చూపడంతో అవసరాల నిమిత్తం అందుకు అంగీకరించి గంజాయి ఉన్న కారును తరలిస్తుండగా పట్టుబడినట్లు విచారణలో నేరాన్ని అంగీకరించాడన్నారు. అనంతరం తహసీల్దార్ శ్రీనివాసశర్మ ఆధ్వర్యంలో పంచనామా నిర్వహించి గంజాయి, ఒక మొబైల్ ఫోన్, కారును స్వాధీనం చేసుకు న్నట్లు తెలి పారు. ఇట్టి కేసు పరిశోధనలో కీలకంగా వ్యవహరించిన సిఐ నర్సింహారావు, పట్టణ ఎస్ఐలు నాగభూషణరావు, రాంబాబు, ట్రాఫిక్ ఎస్ఐ మక్దుం అలీ, చిలుకూరు, పాలకవీడు, సిసిఎస్ ఎస్ఐలు శ్రీనివాస్, సైదులు, నరేష్, సిబ్బంది సతీష్, యల్లారెడ్డి ఇతర సిబ్బందిని డిఎస్పీ వెంకటేశ్వరరెడ్డి, జిల్లా ఎస్పీ రాజేంద్ర ప్రసాద్‌లు అభినందించారు. పట్టుబడిన గంజాయి విలువ బహిరంగ మార్కెట్‌లో సుమారు రూ. 21 లక్షల వరకు ఉంటుందని తెలిపారు. నిందతుడు ఆకాష్ ఉత్తమ్ రావు చౌహాన్ పరారీలో ఉన్నట్లు తెలిపారు. సిబ్బందికి రివార్డులు ప్రకటించినట్లు డిఎస్పీ తెలిపారు.



# మునుగోడు కాంగ్రెస్ సభ దృశాలు



